

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	: 18004251442
యాదాద్రి	: 1800 425 7106
సూర్యాపేట	: 1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 66

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.138	225	245
సూర్యాపేట	రూ.145	190	220
నల్లగొండ	రూ.142	206	234

ఉష్ణోగ్రత గరిష్ఠం 38.0 ၊ కనిష్ఠం 24.2

బెనిఫిట్స్ ఎప్పుడిస్తారు?



'ప్రజావాణి'లో దరఖాస్తులు ఇస్తున్న విశ్రాంత అంగన్‌వాడీలు

ఉద్యోగ విరమణ అనంతరం వచ్చే బెనిఫిట్స్ విడుదలలో జిల్లాల వారీగా ప్రభుత్వం చూపుతున్న తేడాతో విశ్రాంత అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఆర్థిక ఇబ్బందులకు గురువుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన సేవలు లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిన 65 సంవత్సరాల కటాఫ్‌తో ఉమ్మడి జిల్లాలో జూలై 2024న పెద్ద సంఖ్యలో టీచర్లు, ఆయాలు ఉద్యోగ విరమణ పొందారు.
-(ఆంధ్రజ్యోతి,భువనగిరిటౌన్)

- విశ్రాంత అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల ఎదురుచూపు
- జిల్లాకో విధానాన్ని అనుసరిస్తున్న ప్రభుత్వం
- 129 మందికి రూ.74.50లక్షలు పెండింగ్

వారికి ప్రభుత్వం నెలలోపు రూ.లక్ష, ఆయాలకు రూ.50వేలు రిటైర్మెంట్ బెనిఫిట్‌గా ఇవ్వాల్సి ఉంటుంది. సూర్యాపేట, నల్లగొండ జిల్లాలో విశ్రాంత టీచర్లకు, ఆయాలకు సుమారు అందరికీ ఈ బెనిఫిట్స్ అందగా, యాదాద్రి జిల్లాలో మాత్రం నేటికీ విశ్రాంత టీచర్లకు, ఆయాలకు ఎవ్వరికీ డబ్బు అందలేదు. దీంతో వృద్ధాప్యంతో 65 సంవత్సరాలకు ఉద్యోగ విరమణ పొందినప్పటికీ తొమ్మిది నెలలుగా బెనిఫిట్స్ కోసం ఆందోళనలతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పని చేసినంత కాలం కనీస వేతనాలకు కూడా నోచుకోని తమకు కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను కూడా సకాలంలో ఇవ్వకుంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు.

తొమ్మిది నెలలుగా ఎదురుచూపు

రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం యాదాద్రి జిల్లా విశ్రాంత అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తొమ్మిది నెలలుగా ఎదురుచూస్తున్నారు. జూలై 2024లో ఉద్యోగ విరమణ పొందిన 20 మంది టీచర్లకు రూ.లక్ష చొప్పున రూ.20లక్షలు, 109 మంది ఆయాలకు రూ.50వేల చొప్పున రూ.54.50లక్షలు మొత్తంగా 129 మంది విశ్రాంత ఉద్యోగులకు రూ.74.50 లక్షలు బెనిఫిట్స్‌గా రావలసి ఉంది. దీంతో బెనిఫిట్స్ కోసం విశ్రాంత ఉద్యోగులు పలు పర్యాయాలు ధర్నాలు, దీక్షలు, ఆందోళనలు చేశారు..

- మిగతా 9వ పేజీలో...



బెనిఫిట్స్ కోసం తిరుగుతున్నాం

రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం తొమ్మిది నెలలుగా అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాం. సంవత్సరాలపాటు పనిచేసినప్పటికీ కనీస వేతనం కూడా ఇవ్వని ప్రభుత్వం ఉద్యోగ విరమణ బెనిఫిట్స్‌ను కూడా అంతంతమాత్రంగానే ఇస్తోంది. ఆ కొద్దిపాటిని కూడా సకాలంలో ఇవ్వకుండా వేధిస్తుండటం అన్యాయం. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించాలి.

- ఉపేంద్ర, విశ్రాంత అంగన్‌వాడీ టీచర్, మోత్కూర్



స్థిరంగా రిజిస్ట్రేషన్ల ఆదాయం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం స్థిరంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 202 4-25 ఆర్థిక సంవత్సరంలో అదనంగా రూ.7కోట్లు మాత్రమే సమకూరాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.41 2,37,19,250 ఆదాయం రాగా, 2024- 25 ఆర్థిక సంవత్సరంలో మార్చి చివరి నాటికి రూ.419,49,18,168 సమకూరాయి. ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెరగపోయినా, గతంతో పోలిస్తే ఆదాయం మాత్రం నిలకడగా ఉంది.
- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

- గత ఏడాది కంటే స్వల్పంగా పెంపుదల
- తగ్గిన డాక్యుమెంట్లు, కలిసి వచ్చిన ఎల్ఆర్ఎస్
- మందకొడిగా రియల్ వ్యాపారం
- ఈ ఆర్థిక సంవత్సరంలో పుంజుకునే అవకాశం

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా ల్లో 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,43,426 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు పూర్తి కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్చి చివరి నాటికి 1,38,729 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ తక్కువగా జరిగినా ఆదాయం మాత్రం పెరిగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,697 డాక్యుమెంట్లు తక్కువగా రిజిస్ట్రేషన్ అయ్యాయి. అత్యధికంగా నల్లగొండ, సూర్యాపేట, యాదగిరిగుట్ట, దేవరకొండ ప్రాంతాల్లో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరిగింది. ఆ తరువాతి స్థానాల్లో చౌటుప్పల్, భువనగిరి, బీబీనగర్, కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి.

మందకొడిగానే క్రయవిక్రయాలు..

ఉమ్మడి జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో ఆస్తుల క్రయవిక్రయాలు మందకొడిగానే సాగాయి. హైదరాబాద్‌లో హైడ్రా దూకుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ప్రభావం చూపింది. ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్న వెంచర్లపై ఆస్తుల కొనుగోలుదారుల్లో నమ్మకం సన్నగిల్లడంతో ప్లాట్ల కొనుగోలు కొంత మేర తగ్గింది. వెంచర్లకు అన్ని అనుమతులు ఉన్నాయా? చెరువు శిఖంలోనిదా? ప్రభుత్వ భూమినా? అసైన్డ్‌ల్యాండ్‌లో వెంచర్లు చేశారా? అని ప్రజలు ఆలోచించడంతోపాటు, ఆరా తీయడం పెరిగింది. ప్లాట్ల కొనుగోలుకు ఒకటికి రెండు సార్లు ఆలోచించి జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఇంటి స్థలాలు, అపార్ట్‌మెంట్ల ధరలు పెరగడం కూడా కొనుగోళ్లపై ప్రభావం చూపింది. ప్రభుత్వం మార్కెట్ ...

- మిగతా 9వ పేజీలో...

పారదర్శకంగా రిజిస్ట్రేషన్లు



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. ఎలాంటి అవినీతి, అక్రమాలకు చోటులేకుండా జవాబుదారీతనంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఎవరు కూడా మధ్యవర్తులను ఆశ్రయించకుండా సంబంధిత కార్యాలయాల్లోనే పని చేయించుకోవాలి. భువనగిరి, చౌటుప్పల్ కార్యాలయాల్లో నూతనంగా స్లాట్ బుకింగ్ విధానం చేపట్టాం. ఇది విజయవంతంగా కొనసాగుతోంది. త్వరలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెడతాం.

- ఎస్.ప్రకాశ్, ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్

ఉమ్మడి జిల్లాలో 2023-24, 2024-25లో డాక్యుమెంట్లు, ఆదాయం ఇలా..

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం	2023-24 డాక్యుమెంట్లు	ఆదాయం	2024-25 డాక్యుమెంట్లు	ఆదాయం
నల్లగొండ	19,882	63,57,54,063	20,058	64,85,25,523
చౌటుప్పల్	9,264	54,77,76,162	9,034	58,16,87,668
యాదగిరిగుట్ట	21,939	46,86,76,323	16,909	45,52,99,354
భువనగిరి	10,462	46,64,18,934	9,075	45,23,67,658
సూర్యాపేట	17,464	44,01,20,454	18,707	41,20,98,250
కోదాడ	10,078	33,26,01,454	9,176	38,02,99,097
బీబీనగర్	9,804	31,84,90,916	9,181	29,73,11,343
మిర్యాలగూడ	8,965	29,06,52,200	9,464	29,45,54,859
దేవరకొండ	9,773	14,62,18,991	10,686	17,32,61,406
హుజూర్‌నగర్	6,088	12,66,90,065	6,007	15,06,99,098
నకిరేకల్	4,715	9,05,49,313	4,862	9,25,04,719
నిడమనూర్	5,445	8,45,87,410	5,718	8,53,26,522
మోత్కూర్	2,893	6,86,19,031	3,383	6,24,95,872
రామన్నపేట	3,551	5,94,35,316	3,333	5,59,04,434
చండూరు	3,097	4,70,67,949	3,128	5,25,33,195
మొత్తం	1,43,426	4,12,37,19,251	1,38,729	4,19,49,18,168

శోభాయమానంగా వీర హనుమాన్ విజయ యాత్ర



నల్లగొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): వీర హనుమాన్ జయంతి సందర్భంగా భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విజయ యాత్ర శోభాయమానంగా సాగింది. జిల్లా కేంద్రంలోని పాతబస్తీ హనుమాన్ దేవాలయంలో అర్చకులు పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో అధిష్ఠింపజేశారు. ప్రత్యేక పూజల అనంతరం నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి కొబ్బరికాయ కొట్టి యాత్రను ప్రారంభించారు. యాత్ర పట్టణంలోని షేర్‌బంగ్లా, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, క్లాక్‌టవర్, ఎన్జీ కళాశాల, వీటీ.కాలనీ పంచముఖ హనుమాన్ దేవాలయం వరకు సాగింది. భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కాషాయ జెండాలను చేతబూని జైశ్రీరామ్, జైహనుమాన్ అంటూ నినాదాలు చేశారు. దారి పొడవునా ప్రజలు నీరాజనాలు పలికారు. కాషాయ తోరణాలతో ముఖ్య కూడళ్లన్నీ నిండిపోయాయి. యాత్ర సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. వీటీ కాలనీ పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఉదయం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు భానుప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, చీగోటి ప్రవీణ్, పిల్లి రామరాజుయాదవ్, కన్నెబోయిన వెంకట్, నర్సింహ, కృష్ణ, యాదగిరి, మామిడి శ్రవణ్, పిల్లి కృష్ణ, గోలి మధుసూధన్‌రెడ్డి, కాశమ్మ, సంపత్ వర్మ, ఇరుగు శ్రీరామ్, ప్రకాశ్‌రెడ్డి, బత్తిని భాస్కర్, పాపిరెడ్డి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



చెర్వుగట్టులో ఘనంగా మాస కల్యాణం



చెర్వుగట్టుపై మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చక స్వాములు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పౌర్ణమి తిథిని పురస్కరించుకుని నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి మాస కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను సన్నాయి వాయిద్యాల నడుమ ఆలయ మహామండపంలోకి చేర్చారు. అనంతరం ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సహార్చకులు సతీశ్‌శర్మ, సురేశ్ శర్మ, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ మాస కల్యాణం నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

జిల్లాను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



మఖాన విత్తనాలు చల్లుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

త్రిపురారం ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం మండలంలోని కంపసాగర్ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో మఖాన ప్రయోగాత్మక సాగును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంట మార్పిడి దిశగా వెళ్లాలన్నారు. ఒకే పంటను సాగు చేయడం వల్ల తెగులు సోకినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతారని, అలా నష్టపోకుండా పంటల మార్పిడితో ఎక్కువ లాభాలు వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. సాధారణ పంటలు కాకుండా కొత్తరకం పంటలు సాగు చేయాలనే ఉద్దేశంతో జిల్లా నుంచి నలుగురు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల బృందాన్ని గత మార్చిలో బీహార్ రాష్ట్రంలోని దర్భంగ మఖాన స్టేషన్‌కు పంపించామన్నారు. ఈ బృందం అక్కడ మఖాన సాగును అధ్యయనం చేసి అక్కడి రైతులతో అనుభవాలను పంచుకున్నారని తెలిపారు. జిల్లాలో మఖాన సాగులో భాగంగా ప్రయోగాత్మకంగా కంపసాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో ముందుగా ఒక ఎకరం విస్తీర్ణంలో సాగును చేసేందుకు నిర్ణయించామన్నారు. అందుకు 10 కిలోల విత్తనం వినియోగిస్తున్నామన్నారు. పూర్తి సాంకేతికతను వినియోగిస్తూ కంపసాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంతో పాటు, కట్టంగూరు రైతు ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో మూడు ఎకరాల్లో, నకిరేకల్ నియోజకవర్గంలో రెండు ఎకరాలు, కొండమల్లేపల్లిలో నాలుగు ఎకరాల్లో మఖాన సాగును చేపట్టనున్నట్లు తెలిపారు. మఖాన సాగుకు బీహార్ లాంటి రాష్ట్రంలో మాత్రమే వాతావరణం అనుకూలంగా ఉంటుందని, జిల్లా వాతావరణం అనుకూలంగా ఉంటుదా లేదా అనే అపోహలు ఉన్నాయని, వీటిన్నింటినీ పక్కన పెట్టి నూతన పంటల సాగుపై చర్యలు తీసుకోవడంలో భాగంగా తాము తొలి మెట్టు ఎక్కినట్లు భావిస్తున్నామన్నారు. ప్రయోగాత్మకంగా చేపడుతున్న మఖాన సాగులో 60 శాతం పంట దిగుబడి వచ్చినా ఇక్కడే ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే కట్టంగూరు రైతు ఉత్పత్తి సంస్థ సహకారంతో మహిళా బజార్లు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. జిల్లాలో వివిధ రకాల కొత్త పంటలు సాగు చేసేందుకు ఇక్కడి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని జిల్లాను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన పంటలు పండించేందుకు కొత్త వంగడాలను ఆవిష్కరించాలన్నారు. నూతన వ్యవసాయ పద్ధతులపై కంపసాగర్ వ్యవసాయ కేంద్రంతో పాటు కొండమల్లేపల్లిలోని కేవీకేలో క్షేత్రస్థాయి ప్రదర్శనలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్గానిక్ వ్యవసాయానికి అవకాశాలు ఉన్నందున కూరగాయలు, బత్తాయి, నిమ్మ, వంటివి పండించేందుకు తక్కువ ఎరువుల వినియోగం, ఎక్కువ దిగుబడులు సాధించేందుకు రైతులను క్షేత్రస్థాయి అధ్యయనానికి పంపిస్తామన్నారు. కొండమల్లేపల్లిలో బత్తాయి, నిమ్మ శాస్త్రీయపరంగా అధిక దిగుబడులు సాధించేలా పరిశోధన చేస్తున్నారని చెప్పారు. కంపసాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రం దేశంలో ఎక్కడా లేనివిధంగా 1.90లక్షల క్వింటాళ్ల నూతన విత్తన ఉత్పత్తి చేస్తోందన్నారు. రైతు ఉత్పత్తిదారుల కేంద్రాలతో మాట్లాడి రైతు బజార్లు, ఆర్గానిక్ బజార్లు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, వ్యవసాయశాఖ జిల్లా అధికారి శ్రవణ్, కంపసాగర్ ఏఆర్ఎస్ హెడ్ డాక్టర్ లింగయ్య, కొండమల్లేపల్లి సీఆర్ఎస్ రాజాగౌడ్, శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి అనంతరెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పరిరక్షించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర నేత ఉజ్జిని రత్నాకర్‌రావు

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణకు ఉద్యమించాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఉజ్జిని రత్నాకర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలో ఆయన మాట్లాడారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు నేడు సమస్యలకు నిలయంగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ నిరంతరం అండగా నిలిచి పోరాడుతోందన్నారు. ఆన్‌లైన్ అప్‌డేట్ పేరుతో కార్మికులకు లేబర్ అధికారులు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ, నిజమైన కార్మికులు లబ్ధి పొందేలా లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అర్హత లేని వారందరూ లేబర్ కార్డులు తీసుకోవడంతో సంక్షేమ బోర్డు నిధులు దుర్వినియోగమవుతున్నాయని ఆరోపించారు. బోగస్ కార్డులపై సమగ్ర విచారణ జరిపించి, వాటిని తొలగించాలన్నారు. ఈనెల 21, 22న రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి, నాయకులు నూనె వెంకటేశ్వర్లు, కేఎస్.రెడ్డి, ధోటి వెంకన్న, గుండె రవి, రేవెల్లి యాదయ్య పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఆలయ భూములు
● 9లో..
ఆర్థికలావాదేవీనా? వివాహేతర సంబంధమా?
● 8లో..

దివ్యాంగులకు అంత్యోదయ రేషన్‌కార్డులు ఇవ్వాలి



దివ్యాంగుల నుంచి వినతిపత్రాలు తీసుకుంటున్న గోలి ప్రభాకర్

కేతేపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): అర్హులైన దివ్యాంగులందరికీ ప్రభుత్వం అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోలి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కొప్పోలులో శనివారం ఉపాధి హామీ పని ప్రదేశంలో దివ్యాంగ కూలీలతో ఆయన సమావేశమయ్యారు.

కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారికి అంత్యోదయ కార్డులు, పింఛన్ రూ.6వేలకు పెంచాలని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రామచంద్రు, నాగరాజు, అమృతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీ-అడిక్షన్ కేంద్రం ఏర్పాటెన్నడో?



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గంజాయి, డ్రగ్స్ విక్రయాలు విచ్చలవిడి గా లభ్యమవుతున్నాయి. దీంతో విద్యార్థు నుంచి మొదలు ప్రధానంగా యువత మత్తుకు బానిసలవుతున్నారు. ఈ క్రమంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తూ గంజాయి, డ్రగ్స్ ఉమ్మడి జిల్లాలోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నా, ఏదో ఒక మార్గంలో రవాణా అవుతూనే ఉన్నా యి. సులువుగా మత్తు పదార్థాలు లభ్యమవుతుండటంతో బానిసవుతోం ది. ఈ క్రమంలో మత్తుకు బానిసలయిన వారిని మార్చేందుకు ఏర్పాటు చేయాలనుకున్న డీఅడిక్షన్ కేంద్రం ఏర్పాటు ఆలస్యమవుతోంది. మూడేళ్ల కిందటే ప్రతిపాదనలు పంపించినా కార్యరూపం దాల్చలేదు. కేంద్రం ద్వారా మత్తు వదిలించాలన్న ఉద్దేశ్యం ఆలస్యంతో నీరుగారిపోతోంది.

- వివరాలు 8లో

మంచినీటి ట్యాంకు కింద గుడిసె

చల్లదనం కోసం తాటికమ్మలతో ఏర్పాటు



గుడిసెలో సేదతీరుతున్న సాయిలు



పిల్లర్ల చుట్టూ తాటిమట్టలు

(ఆంధ్రజ్యోతి-నకిరేకల్)

రోజురోజుకూ ఎండలు తీవ్రమవుతున్నాయి. ఉదయం 10 దాటిందంటే బయటకు రావాలంటే జంకుతున్నారు. చల్లదనం కోసం తండ్రి కోరిక మేరకు నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం నడిగూడెం గ్రామానికి ఓ కుమారుడు వినూత్నంగా ఏర్పాట్లు చేశాడు. 90 ఏళ్ల తన తండ్రి రాచకొండ సాయిలు కోసం కుమారుడు లక్ష్మీపతి ప్రత్యేకంగా గుడిసెను ఏర్పాటుచేశారు. ఇంటిముందు ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంక్ పిల్లర్ల చుట్టూ తాటికమ్మలతో గుడిసెను ఏర్పాటుచేశారు. గుడిసెలో ఫ్యాన్ ఏర్పాటు చేయడంతో సాయిలు అందులో సేదతీరుతున్నాడు. కుమారుడికి డాబా ఇల్లు ఉన్నా అందులో వేడికి తట్టుకోలేక గుడిసెను ఏర్పాటుచేశాడని గుడిసెలో సేద తీరుతుంటె చల్లదనంగా ఉందని సాయిలు తెలిపారు. చిన్నప్పటి నుంచి కూడా తాటికమ్మల గుడిసె అంటే తనకు ఎంతో ఇష్టమని అందుకే తన కుమారుడిని కమ్మల గుడిసె ఏర్పాటు చేయమని కోరారని అందుకే ఏర్పాటుచేశాడని సాయిలు తెలిపారు.

ఉపాధిహామీ ఎంబీ రికార్డులు లభ్యం

● అందులో కొన్ని క్షేత్ర పరిశీలకుడి ఇంటి ముందు ప్రత్యక్షం



మర్రిగూడలోని ఉపాధిహామీ కార్యాలయం

మర్రిగూడ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ పథకానికి సంబంధించిన కీలకమైన ఎంబీ రికార్డులు అదృశ్యమై ఓ క్షేత్ర సహాయకుడి ఇంటి ఎదుట ప్రత్యక్షమయ్యాయి. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలో ఆలస్యంగా వెలుగుచూసింది. మూడు రోజుల కింద ఉపాధిహామీ పథకం కూలీలకు సంబంధించిన నెలవారి వేతనాల చెల్లింపులకు సంబంధించిన కొలతల పరిమాణాల పుస్తకాలు(ఎంబీ రికార్డులు) గురువారం సాయంత్రం కార్యాలయంలో మాయమయ్యాయి. శుక్రవారం కార్యాలయానికి వచ్చిన సిబ్బంది ఎంబీ రికార్డులు భద్రపరిచిన గదిలో వెతికినా లభ్యంకాలేదు. దీంతో ఖంగుతిన్నట్లు సిబ్బంది విషయాన్ని ఈ మండల అభివృద్ధి ఉన్నతాధికారికి తెలియజేశారు. ఆయన కార్యాలయానికి చేరుకొని రికార్డుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. గదిలోని రికార్డులు ఏ విధంగా మాయమయ్యాయి. ఎవరు తీసుకెళ్లారని సిబ్బందిని ప్రశ్నించినట్లు సమాచారం. ఇదిలా ఉండగా శనివారం ఉదయం ఓ గ్రామంలో ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న క్షేత్ర సహాయకుడి ఇంటి ముందు బల్లమీద రికార్డులు ప్రత్యక్షమయ్యాయి. వాటిని అతడు ఎంపీడీవో కార్యాలయానికి తీసుకవచ్చి అధికారికి అప్పగించాడు. దీంతో మండల అభివృద్ధి అధికారి క్షేత్ర సహాయకుడి తీసుకవచ్చిన ఎంబీ రికార్డులను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసుల సమక్షంలో పంచనామా నిర్వహించినట్లు సమాచారం. అయితే 80 రికార్డులకు గాను 35ఎంబీ రికార్డులు మాత్రమే ఉండటంతో ఈ రికార్డులు ఎవరు తీసుకెళ్లారని అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనప్పటికీ రికార్డులు మాయమైన వాటిపై అధికారులు విచారణ చేస్తున్నట్లు సమాచారం.

మక్తాకొత్తగూడెం రేషన్ డీలర్ సస్పెన్షన్

బియ్యంపంపిణీపై లబ్ధిదారుల ఫిర్యాదుతో నిర్ణయం

ఆత్మకూరు(ఎస్), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలం మక్తాకొత్తగూడెం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ శ్రీనివాస్‌రెడ్డిని సస్పెండ్ చేసినట్లు సివిల్ సప్లయ్ డీటీ నాగలక్ష్మి శనివారం తెలిపారు. గ్రామంలో కొంతకాలంగా రేషన్ డీలర్ బియ్యం పంపిణీలో అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఈ నెల 7న కలెక్టర్‌కు స్థానికులు ఫిర్యాదుచేశారు.

శుక్రవారం రేషన్‌షాపును సందర్శించి విచారణ చేసినట్లు ఆమె తెలిపారు. సుమారు మూడున్నర క్వింటాళ్ల బియ్యం పంపిణీలో తేడా రావడంతో డీలర్‌పై 6-ఏ కేసు నమోదు చేసి రేషన్ డీలర్ శ్రీనివాస్‌రెడ్డిని సస్పెండ్ చేశామన్నారు. ఆ డీలర్ బాధ్యతలు ఇతరులకు ఇవ్వలేదన్నారు.

డీ-అడిక్షన్ కేంద్రం ఏర్పాటెన్నడో?



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డీ-అడిక్షన్ కేంద్రం ఏర్పాటు ఆలస్యమవుతోంది. మూడేళ్ల కిందటే అధికారులు ప్రతిపాదనలు పంపించినా నేటికీ కార్యరూపం దాల్చలేదు. ఉమ్మడి జిల్లాకు ఎక్కువగా గంజాయి రవాణా అవుతుండటంతో యువత ఆ మత్తుకు బానిసవుతున్నారు. దీనికి తోడు ఇతర మత్తు పదార్థాలకు అలవాటుపడుతున్నారు. ఈ క్రమంలో వారిని మత్తు నుంచి బయటపడేసేందుకు కౌన్సెలింగ్ ఇచ్చి, ఆరోగ్య పద్ధతిలో బయటకు తీసుకువచ్చేందుకు డీ-అడిక్షన్ కేంద్రాలు దోహదపడనున్నాయి. అయితే ఉమ్మడి జిల్లాలో డీ-అడిక్షన్ కేంద్రం లేకపోవడంతో ఇతర ప్రాంతాల్లోని కేంద్రాల్లో చేర్పించి మత్తుకు బానిసలైన వారి కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నారు.

- (ఆంధ్రజ్యోతి-సూర్యాపేటక్రైం)

- అధికారులు ప్రతిపాదించి మూడేళ్లు
- డ్రగ్స్, గంజాయి, మద్యానికి బానిసలవుతున్న యువత
- ప్రైవేట్ కేంద్రాల్లో డబ్బులు వెచ్చించాల్సిన పరిస్థితి
- ఉమ్మడి జిల్లాలో పెద్దసంఖ్యలో మత్తు పదార్థాల బానిసలు

ప్రస్తుతం డ్రగ్స్, గంజాయికి ఎక్కువగా యువత బానిసవుతోంది. విద్యార్థి దశ నుంచి మొదలు యువకులు మత్తుకు బానిసవుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి రవాణాతో పాటు విక్రయాలు జరుగుతున్నాయి. గంజాయిని అరికట్టేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నా ఆశించిన స్థాయిలో నియంత్రించలేకపోతున్నారు. ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల్లో గంజాయిని ఉమ్మడి జిల్లాలోకి తరలిస్తున్నారు. కొంతమంది యువత గంజాయి రవాణా, విక్రయాల ద్వారా ఉపాధి పొందుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని నల్లగొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, భువనగిరి, దేవరకొండ, నేరేడుచర్ల, నకిరేకల్, చౌటుప్పల్, చిట్యాల, కోదాడ, హుజూర్‌నగర్, ఆలేరుతో పాటు మిగిలిన పట్టణాల్లో పెద్దఎత్తున గంజాయి విక్రయాలు జరుగుతున్నాయి. మత్తుకు బానిసలైన వారు పెద్దసంఖ్యలో ఉన్నారు. పోలీసులు మత్తుకు బానిసలైన వారిని పట్టుకుని కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు కేసులు నమోదు చేస్తున్నా వారిలో మార్పు రావడం లేదు. మత్తుకు బానిసలైన వారిని డీ-అడిక్షన్(వ్యసనాల నుంచి విముక్తి చేసే) కేంద్రానికి పంపించి అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స అందిస్తే వారిలో మార్పు వచ్చే అవకాశాలు ఉన్నాయి. అయితే ఉమ్మడి జిల్లాలో డీ-అడిక్షన్ కేంద్రం ఏర్పాటు చేస్తామని గతంలో అధికారులు ప్రకటించినా నేటికీ కార్యరూపం దాల్చలేదు. దీంతో మత్తుకు బానిసలైన వారిని హైదరాబాద్, విజయవాడ నగరాలకు తీసుకెళ్లి అక్కడి కేంద్రాల్లో చేర్పించి వేలల్లో ఖర్చు చేసి వారిలో మార్పు తీసుకవచ్చేందుకు వారి కుటుంబ సభ్యులు ప్రయత్నిస్తున్నారు.

మూడేళ్ల కిందటే ప్రతిపాదనలు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో డీ-అడిక్షన్ కేంద్రం ఏర్పాటుకు మూడేళ్ల కిందట అధికారులు ప్రతిపాదనలు పంపించారు. అయినప్పటికీ నేటికి ఏర్పాటుకాలేదు. మత్తుకు బానిస అయిన వారికి చికిత్సతో పాటు కౌన్సెలింగ్ ఇచ్చి వారిలో మార్పు తీసుకవచ్చే శక్తి డీ-అడిక్షన్ కేంద్రాలకు ఉంది. అయితే కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిక శాఖ ఆధ్వర్యంలో నేషనల్ యాక్షన్ ఫర్ డ్రగ్స్ డిమాండ్ రిడక్షన్ పథకం కింద ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల్లో డీ-అడిక్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. మత్తుకు బానిసలైన వారికి అక్కడ ఉచితంగా చికిత్స అందించాల్సి ఉంటుంది. అయితే కేంద్రం ప్రతిపాదనలు మాత్రం అమలుకు నోచుకోలేదు.

మార్పు కోసం డబ్బులు వెచ్చించాల్సిన పరిస్థితి

ఉమ్మడి జిల్లాలో పెద్దసంఖ్యలో మత్తు పదార్థాలకు బానిసలైన వారు ఉన్నారు. వారిలో మార్పు తీసుకరావడానికి ఉమ్మడిజిల్లాలో డీ-అడిక్షన్ కేంద్రం లేదు. దీంతో వారిని హైదరాబాద్, విజయవాడ నగరాలకు తీసుకెళ్లి అక్కడ ఉన్న ప్రైవేట్ డీ-అడిక్షన్ కేంద్రాల్లో చేర్పించాల్సిన పరిస్థితి నెలకొంది. ఇందుకు చాలా డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోంది. మత్తుకు బానిసలుగా మారిన వారిలో ఎక్కువగా పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన యువత ఉంటున్నారు. ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాలంటే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా డీ-అడిక్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే మత్తుకు బానిసలుగా మారిన వారిలో కొందరిలోనైనా మార్పు తీసుకవచ్చే అవకాశం లేకపోలేదు.


గంజాయికి బానిసలు

ఉమ్మడి జిల్లాలో ఎక్కువగా యువత గంజాయికి బానిసలవుతున్నారు. గంజాయి మత్తులో యువత ఘర్షణలకు పాల్పడుతున్నారు. పలు సందర్భాల్లో కుటుంబ సభ్యులపై కూడా దాడులు చేస్తున్నారు. మత్తులో వారు ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొంది. పోలీసులు తనిఖీలు చేస్తూ గంజాయి రవాణా కాకుండా చర్యలు తీసుకుంటున్నా ఏదో ఒక మార్గంలో గంజాయి రవాణా అవుతోంది. గంజాయి రవాణా చేసే, విక్ర



యించే, తాగే వారిని అదుపులోకి తీసుకుని వారితో పాటు వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నా ఫలితాలు రావడం లేదు.

డీ-అడిక్షన్ కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నిసాం



సూర్యాపేట జిల్లా కేంద్రంలో డీ-అడిక్షన్ కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నిస్తాం. పోలీస్ శాఖ ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డీ-అడిక్షన్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడుతాం. గతంలో ప్రతిపాదనలు పంపించారు. మత్తుకు బానిసలైన వారిని మార్చేందుకు డీ-అడిక్షన్ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుంది. యువత డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలి. గంజాయి నిర్మూలనకు కృషి చేస్తున్నాం. గంజాయి నిర్మూలనలో ప్రజలు పోలీసులకు సహకరించాలి.

- కొత్తపల్లి నర్సింహ,ఎస్పీ సూర్యాపేట జిల్లా.

వనజీవి ప్రేరణ.. కొత్త మొక్కలకు అంకురార్పణ





మిర్యాలగూడలో వనజీవి రామయ్య దంపతులతో సందీప్, మిత్రులు, మఠంపల్లిలో రామయ్యకు స్వాగతం పలుకుతున్న కళాకారుడు శ్రీనివాస్(ఫైల్)

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ బాధ్యత అందరిదని చాటిన ప్రకృతి ప్రేమికుడు వనజీవి రామయ్య స్ఫూర్తితో పచ్చదనం పెంపునకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ యువకులు నడుంబిగించారు. గాంధీనగర్‌కు చెందిన అవిరెండ్ల సందీప్ మిత్రబృందంతో కలిసి తొలుత లక్ష, ఆ తర్వాత మరో రెండు లక్షల విత్తనాలను సేకరించారు. పట్టణ రహదారులకు ఇరువైపులా ఆ విత్తనాలను చల్లడంతో పాటు నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విత్తనాలు చల్లారు. అయితే తాను ప్రకృతిని ప్రేమించడానికి, రక్షించడానికి రామయ్య సూచనలు ఎంతో ఉపయోగపడ్డాయని సందీప్ తెలిపారు. నీడనిచ్చే చెట్లతో పాటు ఔషధ మొక్కలను నాటి సంరక్షించాల్సిన అవసరముందని రామయ్య తెలిపినట్లు సందీప్ వివరించారు. విత్తనాల సేకరిస్తున్న తనతో పాటు మిత్రులు దైద శ్రీను, కందికంటి విష్ణు, కందికంటి సైదులు, కిరణ్, రూహిద్, మణి, పవన్, సంపత్, పాషా, రాజశేఖర్, సాయినాథ్, ప్రకాష్‌లను రామయ్య అభినందించినట్లు తెలిపారు.

పర్యావరణమే శ్వాసగా రామయ్య జీవితం

మఠంపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పర్యావరణమే శ్వాసగా ప్రకృతిని కాపాడి వృక్షో రక్షితి రక్షితః అనే నినాదంతో పచ్చదనం యొక్క ప్రాముఖ్యాన్ని చాటిన వ్యక్తి వనజీవి రామయ్య అని ప్రముఖ కళాకారుడు కాకర్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం వనజీవి రామయ్య మృతికి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామయ్య సేవలు మానవ మనుగడకు ప్రకృతి పట్టుకొమ్మలని కొనియడారు. ఆయన అకాల మృతి రాష్ట్రానికి తీరని లోటన్నారు.

'వనజీవి' విద్యార్థుల నివాళులు

కోదాడ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఖమ్మం జిల్లాకు చెందిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతికి సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని తేజ పాఠశాల విద్యార్థులు సంతాపం తెలిపారు. శనివారం పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రకృతిని రక్షించటానికి రామయ్య చేసిన కృషిని విద్యార్థులు కొనియాడారు.

రామయ్యతో అనుబంధం

పద్మశ్రీ వనజీవి రామయ్యతో పర్యావరణ ఉద్యమకారుడు కొల్లు లక్ష్మీనారాయణకు ప్రత్యేక అనుబంధం ఉంది. పద్మశ్రీ పురస్కారం అందుకున్న ఆయనను కోదాడలో లక్ష్మీనారాయణ సన్మానించారు. రామయ్య మృతికి ఆయన సంతాపం, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.





రామయ్యకు కోదాడలో నివాళులర్పిస్తున్న తేజ విద్యాలయ విద్యార్థులు, రామయ్యను సన్మానిస్తున్న లక్ష్మీనారాయణ(ఫైల్)

ముగ్గురు హమాలీలకు తీవ్రగాయాలు



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న హమాలీలు

మాడ్గులపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : ఐకేపీ కేంద్రంలో ధాన్యం బస్తాలను లారీలోకి ఎత్తుతుండగా ప్రమాదవశాత్తు బస్తాలు కూలి ముగ్గురు హమాలీ కార్మికులకు తీవ్ర గాయాల్యాయి. ఈ సంఘటన నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలంలోని పాములపాడు గ్రామంలో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పాములపాడు గ్రామంలోని ఐకేపీ సెంటర్‌లో రైతుల ధాన్యం కాంటా అనంతరం బస్తాలను లారీలో లోడ్ చేస్తున్నారు. ప్రమాదవశాత్తు బస్తాలు కూలి అదే గ్రామానికి చెందిన హమాలీలు ఏర్పుల లింగయ్య, గండమల్ల కృష్ణయ్య, బొల్లెద్దు వెంకన్నలకు తీవ్రగాయాలయ్యాయి. కృష్ణయ్య లారీ పైనుంచి కింద పడటంతో కింద లారీ వద్దకు, బస్తాలను మోసుకొస్తున్న లింగయ్య, వెంకన్నలపై బస్తాలు ఒక్కసారిగా మీదపడి ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన మిగతా హమాలీలు వెంటనే వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం సూర్యాపేటలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

అదుపుతప్పి బోల్తా పడిన లారీ





బోల్తాపడిన లారీ, మత్తులోనిద్రిస్తున్న డ్రైవర్

చిట్యాలరూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిపై లారీ అదుపుతప్పి బోల్తా పడింది. మరో ఘటనలో ప్రైవేటు బస్సు, లారీ, మరో కారు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. ఈ ఘటనలు నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి, వెలిమినేడు శివార్లలో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి జరిగాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ వైపు నుంచి ఇటుకల లోడుతో హైదరాబాద్ వైపుకు వెళుతున్న లారీ పెద్దకాపర్తి శివారుకు చేరుకోగానే అదుపుతప్పి రోడ్డు పక్కకు బోల్తా పడింది. లారీ నుంచి బయటకు వచ్చిన డ్రైవరు మద్యం మత్తులో ఉండటంతో బోల్తాపడిన లారీ ముందు నిద్రించాడు. ఈ ఘటనలో ఎవరికి గాయాలు కాలేదు. మరో ఘటనలో వెలిమినేడు శివారులో హైదరాబాద్ నుంచి విజయవాడ వైపునకు వెళ్తున్న ప్రైవేటు బస్సు, లారీ, కారు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈఘటనలో ఇద్దరికి గాయాలు కాగా వాహనదారులు అక్కడి నుంచి వారి స్వస్థలాలకు వెళ్లారు. ఈ ఘటనలపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

టీ స్టాల్లో గ్యాస్ లీకై

ఎగిసిన మంటలు



ఎగిసినపడుతున్న మంటలు

హుజూర్‌నగర్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ పట్టణంలోని మెయిన్‌రోడ్డులో కోర్టు ఎదుట టీస్టాల్‌లో శనివారం ప్రమాదవశాత్తు గ్యాస్ లీకేజీ కావడంతో మంటలు ఎగిసిపడ్డాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గుయ్యారు. టీ స్టాల్ నిర్వాహకురాలు చలవాది లక్ష్మీ టీ చేస్తుండగా గ్యాస్‌పైప్ లీకై మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు అప్రమత్తమె బస్తాలతో మంటలు ఆర్పివేశారు. సుమారు రూ.50వేల ఆస్తి నష్టం జరిగింది. ప్రతిరోజూ టీ విక్రయించి జీవించే మహిళకు ఒక్కసారిగా టీస్టాల్ అగ్నికి ఆహుతి కావడంతో తీవ్ర మనోవేదనకు గురయ్యారు.

ఆర్థికలావాదేవీనా... వివాహేతర సంబంధమా?



సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ శివరాంరెడ్డి, ఇన్‌సెట్‌లో సురేష్(ఫైల్‌ఫొటో)

నల్లగొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రమైన నల్లగొండ పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగిన కలర్ ల్యాబ్ యజమాని గద్దపాటి సురేష్(37) హత్య ఆర్థిక లావాదేవీలతోనా, వివాహేతర సంబంధం అనే కోణంలో పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు సాగిస్తున్నారు. వివరాల్లోకి వెళితే నల్లగొండ పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో రామగిరిలోని గీతాంజలి అపార్ట్‌మెంట్‌లో సురేష్ ఓ మడిగెను అద్దెకు తీసుకొని మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్‌ను నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి 10.45గంటల ప్రాంతంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి అర్జెంట్‌గా అవసరం ఉన్నాయి ఫొటోలు ప్రింట్ వేయాలన్నారు. అయితే సురేష్ సమయం అయిపోయింది వర్కర్లు లేరని చెప్పినప్పటికీ వినకుండా అత్యవసరం ఉన్నాయని చెప్పడంతో సురేష్ మిషన్ వద్దకు వెళ్లాడు. ఈ క్రమంలో దుండగుల్లో ఒకరు సురేష్‌తో ఫొటోలు ఎంత ఫ్రేమ్‌లు ఎంత అని మాటల్లో పెట్టాడు. సురేష్ ఫొటోలు ప్రింట్ చేసే సమయంలో ఇదే అదునుగా భావించిన దుండగులు ఒక్కసారిగా వేట కొడవళ్లతో అతడిపై విచక్షణ రహితంగా దాడికి దిగారు. గుండెలో పొడవంతో పాటు మెడపై నరికారు. దీంతో సురేష్ అక్కడికక్కడే ఒరిగి ప్రాణాలు విడిచాడు. హత్యకు పాల్పడిన సమయంలో దుండగులు మాస్కులు ధరించినట్లు సమాచారం. దాడి సమాచారం తెలిసిన వెంటనే డీఎస్పీ శివరాంరెడ్డి, ఎస్ఐ సైదులు హుటాహుటీన వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నారు. పోలీసులు రామగిరిలోని వివిధ ప్రాంతాలల్లో ఉన్న సీసీ పుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

పక్కా పథకం ప్రకారం హత్య

పక్కా పథకం ప్రకారమే గద్దపాటి సురేష్ హత్య జరిగినట్లు సమాచారం. దుండగులు సురేష్‌ను చంపడానికి కొన్నిరోజుల నుంచే పక్కా ప్రణాళికలతో ఉండటంతో పాటు పలు మార్లు రెక్కీ కూడా నిర్వహించినట్లు తెలుస్తోంది. పథకం ప్రకారం ముందుగా కలర్ ల్యాబ్ సీసీ కెమెరాలకు సంబంధించిన కేబుల్ కట్ చేసినట్లు తెలిసింది. రాత్రి సమయం కావడం, చుట్టు ప్రక్కల షాపులు బంద్ కావడం, ఇదే సమయంలో సురేష్ ఒక్కరే ల్యాబ్‌లో ఉండటంతో, అదే అదునుగా దాడి చేసి హత్య చేశారు. ఇక సురేష్ మిర్యాలగూడ, చిట్యాలలో ఉన్న కలర్ ల్యాబ్‌లలో కూడా వాటాదారుడిగా ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఆర్థికలావాదేవీలతోనా, ఏవైనా వివాహేతర సంబంధాలు ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. రాత్రి సమయంలో చుట్టుప్రక్కల షాపులు మూసి వేయడంతో పాటు సురేష్ ఒక్కడే షాపులో ఉన్నాడని దుండగులకు ఎవరు సమాచారం ఇచ్చారు. పాతకక్షలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు. దుండగులు సురేష్‌ను హత్య చేసిన అనంతరం టూవీలర్‌పై పారిపోయి రైల్వేస్టేషన్ సమీపంలో వాహనాన్ని వదిలి రైలులో వెళ్లిపోయినట్లు కూడా చర్చ సాగుతోంది. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో నాలుగు బృందాలు నిందితుల కోసం గాలింపులు చేస్తున్నట్లు తెలిసింది.

ఉద్యోగం రాలేదని యువకుడి ఆత్మహత్య



సంపత్‌కుమార్‌రెడ్డి(ఫైల్)

కట్టంగూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి):ఉన్నత చదువు చదివిన ఉద్యోగం రాలేదన్న ఆందోళనతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని ఎరసానిగూడెం గ్రామంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఎరసానిగూడెం గ్రామానికి చెందిన యఆపాల సంపత్ కుమార్‌రెడ్డి(24) తన తల్లి లక్ష్మమ్మ, అన్న వెంకటరమణారెడ్డితో కలిసి ఐదేళ్ల నుంచి నార్కట్‌పల్లిలో ఉంటూ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఎంసీఏ కోర్సు చేసినా ఉద్యోగం రాకపోవడంతో యూఎస్‌ఏ వెళ్దామని ప్రయత్నించినా సఫలం కాలేదు. కొంతకాలం నుంచి ఆందోళనలో ఉన్నాడు. ఈ నెల 11న నార్కట్‌పల్లిలోని తల్లి లక్ష్మమ్మకు నల్లగొండ వెళ్తున్నట్లు చెప్పి స్వగ్రామమైన ఎరసానిగూడెంలోని సొంత ఇంటికి అదేరోజు వచ్చాడు. ఇంటికి వచ్చి ఫోన్‌లో తల్లితో బాధపడుతూ మాట్లాడాడు. కొద్దిసేపటి తరువాత తల్లి ఫోన్ చేసినా సంపత్‌కుమార్‌రెడ్డి ఫోన్ ఎత్తకపోవడంతో తల్లి ఆందోళన చెందింది. ఇదే విషయమై నార్కట్‌పల్లి పోలీస్‌స్టేషన్ వెళ్లి ఫోన్‌సిగ్నల్ తెలుసుకోగా కుమారుడు ఎరసానిగూడెం వైపు ఉన్నట్లు చూపించింది. దీంతో ఆందోళన చెందిన ఆమె బంధువులతో కలిసి ఇంటివద్దకు వెళ్లి కిటికిలోంచి చూడగా ఉరివేసుకుని కనిపించాడు. ఇంట్లోకి వెళ్లిచూసేప్పటికే సపంత్‌కుమార్‌రెడ్డి మృతి చెందాడు. తన తమ్ముడు ఉద్యోగం రాకపోవడం, యూఎస్‌ఏ వెళ్లలేక పోయానని మనస్తాపంతో ఆత్మహత్య పాల్పడినట్లు అన్నయంపాల వెంకటరమణారెడ్డి శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హైజాక్ ట్యాంకర్‌లో మంటలు



దగ్ధమవుతున్న వాహనం

అనంతగిరి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి) : సీసీరోడ్డు పనులు చేస్తుండగా హైజాక్ మిషన్ ట్యాంకర్(సిమెంట్ కంకర కలిపే మిషన్) మంటలు చెలరేగాయి. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం పాలవరం గ్రామంలో శనివారం జరిగింది. అనంతగిరి మండలకేంద్రం నుంచి చనుపల్లి వరకు రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. దానిలో భాగంగానే పాలవరం గ్రామముఖ ద్వారం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు సీసీరోడ్డు పనులను వారం రోజులుగా చేపడుతున్నారు. శనివారం పనులు చేస్తున్న సమయంలో హైజాక్ ట్యాంకర్(సిమెంట్ కంకర కలిపే మిషన్) నుంచి ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. దీంతో పనిచేస్తున్న కూలీలు ఒక్కసారిగా పరుగులు పెట్టారు. ఫైర్ ఇంజన్‌కు సమాచారం అందించినా రావడానికి ఆలస్యం కావడంతో గ్రామస్థులు బిందెల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.

ట్రాక్టర్‌పై తరలిస్తున్న గడ్డివాము దగ్ధం

ఆత్మకూరు(ఎస్), ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): సూర్యాపేట జిల్లా ఆత్మకూరు(ఎస్) మండలకేంద్రంలో గొట్టిముక్కుల శ్రీనివాస్‌రెడ్డికి చెందిన గడ్డివాము దగ్ధమైంది. శనివారం వ్యవసాయ భూమి నుంచి ట్రాక్టర్‌పై ఇంటికి తరలిస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదం చోటుచేసుకుంది. వెంటనే ట్రాక్టర్ హైడ్రాలిక్‌తో గడ్డిని కింద పడవేడయంతో పెద్దప్రమాదం తప్పింది. స్థానికులు మంటలను ఆర్పేశారు. సుమారు రెండు ఎకరాల గడ్డి దగ్ధమైనట్లు బాధితుడు తెలిపారు.

సాగర్ సమాచారం

పూర్తిస్థాయి నీటి మట్టం	590.00 అడుగులు
టీఎంసీలు	312.0450
ప్రస్తుత నీటి మట్టం	515.20
టీఎంసీలు	140.6684
ఎడమకాల్వకు నీటి విడుదల	నిల్
కుడికాల్వకు	నిల్
విద్యుత్ కేంద్రం ద్వారా	నిల్
క్రస్ట్ గేట్ల ద్వారా	నిల్
ఎస్ఎల్‌బీసీ ద్వారా	1,800 క్యూసెక్కులు
వరద కాల్వ ద్వారా	నిల్
ఇన్‌ఫ్లో	నిల్
అవుట్‌ఫ్లో	1,800 క్యూసెక్కులు

పులిచింతల ప్రాజెక్టు

పూర్తిస్థాయి నీటి నిల్వ	45.77 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ	34.15 టీఎంసీలు
పులిచింతలకు నీటి రాక	800 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	300 క్యూసెక్కులు
ఎన్ని గేట్ల ద్వారా	నిల్

మూసీ నీటిమట్టం

పూర్తిస్థాయి నీటి మట్టం	645 అడుగులు
టీఎంసీలు	4.46
ప్రస్తుత నీటి మట్టం	626.30 అడుగులు
టీఎంసీలు	0.96
కాల్వలకు విడుదల	నిల్
ఇన్‌ఫ్లో	440.04 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో	32.63 క్యూసెక్కులు

నిరుపయోగంగా ఆలయ భూములు



పట్టణంలోని పాతగుట్ట రోడ్డు వెంట ఆలయానికి చెందిన ఖాళీ స్థలం

యాదగిరిగుట్ట మునిసిపల్ పరిధిలో ఆలయ స్థలాల, భూములు నిరుప యో గంగా దర్శనమి స్తున్నాయి. పట్టణం నడిబొడ్డున మధ్యలో ఉన్న ఈ ఖాళీ స్థలాల్లో నిర్మాణాలు చేసి స్థానికులు ఉపాధి, వ్యాపా రులకు జీవనోపాధితో పాటు దేవస్థానానికి ఆదాయం సమకూరే అవకాశం ఉంది. పాత బస్టాండ్ ఎదురుగా, పాత గుట్టకు వెళ్లే దారిలో కలిపి 4.38 ఎకరాల్లో స్థానికులు, వ్యాపారులకు ప్రయోజనం చేకూర్చే నిర్మాణాల చేపట్టాలని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.
- (ఆంధ్రజ్యోతి-యాదగిరిగుట్ట)

» యాదగిరిగుట్ట నడిబొడ్డున ఖాళీ స్థలాలు
» నిర్మాణాలు చేపడితే ఆలయానికి ఆదాయం సమకూరే అవకాశం
» ఎంతో మందికి ఉపాధికి దొరుకుతుందంటున్న స్థానికులు

కొండకింద పాత బస్టాండ్ ఎదురుగా, పాతగుట్టకు వెళ్లే రోడ్డు వెంట ఆలయ భూములు ఉన్నాయి. గుండ్లపల్లి రెవెన్యూ సర్వే నంబరు 14.1లో సుమారు 1.20 ఎకరాల్లో యోగానంద నిలయం ఉండేది. ఇదే సర్వే నంబరులోని జడ్పీ ఉన్నత పాఠ శాలను పాత గోశాల ప్రాంతానికి తరలించగా ప్రాథమిక పాఠశాల నిర్వాహణకు సుమారు వెయ్యి గజాల మేర కొంత స్థలాన్ని వదిలేశారు. సుమారు మిగిలిన 2.20 ఎకరాలకు మొత్తం 4 ఎకరాల భూమిని ఆలయానికి ప్రభుత్వం అప్పగించింది. కాగా, 1985 సంవత్సరంలో నిర్మించిన యోగానంద నిలయం కొవిడ్-2019 సమయం వరకు శిథిలావస్థకు చేరి భవనాలు మూతపడగా 2022లో గదులను నేలమట్టం చేశారు. అందులో ఏమి నిర్మించక అలాగే వదిలేయగా ప్రధాన రహదారి వెంట ఉన్న దుకాణాల సముదాయంలో మాత్రం వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.

గుండ్లపల్లి రెవెన్యూలోనే

ప్రధాన రహదారి వెంట యోగానంద నిలయం ఉండగానే అదే వరుసలో పాతగుట్ట చౌరస్తా వరకు వైటీడీఏ ఆధ్వర్యంలో 56 దుకాణ సముదాయాలు నిర్మించారు. వాటిపై బస్టాండ్‌కు ఎదురుగా మాత్రమే రెండు వేర్వేరు భవనాలపై రెండుఅంతస్థుల్లో 4 హాళ్ల, 24అద్దె గదులు (ప్రస్తుతం ఇవి మూతపడ్డాయి) నిర్మించారు. అలాగే సర్వే నంబరు 192లో గుండ్లపలి రెవెన్యూ పరిధిలో దేవస్థాన బావి వద్ద ఆలయానికి చెందిన 2 ఎకరాలు నిరుపయోగంగానే ఉంది. పట్టణంలో (పాతగుట్ట రోడ్డు) ప్రధాన రహదారి వెంట సర్వే నంబరు 176/2లో 2.23 ఎకరాలు ఉండగా సుమారు 1.20 ఎకరాల్లో ప్రాథమిక పాఠశాల, సబ్-స్టేషన్ నిర్మించగా మిగిలిన 1.03 గుంటల భూమి ఉంది. యాదగిరిగుట్టలోని 9వ వార్డు (పెద్దిరెడ్డి గూడెం) రెవెన్యూలో సర్వే నంబరు 162,163,164లో కేవలం పాతగుట్ట ప్రధా నాలయం 2.20ఎకరాల విస్తీర్ణంలో ఉండగా ఆంజనేయస్వామివారి ఆలయం చెంత ఖాళీ స్థలం ఉంది.

షాపింగ్ కాంప్లెక్స్ కోసం యోచిస్తున్నాం



ఆలయానికి చెందిన పట్టణంలో చాల ఏళ్లగా స్థలాలు ఖాళీగానే ఉంటున్నాయి. వీటిలో అందరికీ ఆమోదయోగ్యమైన, అనుకూలమైన నిర్మాణాలు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తాం. ఖాళీ ప్రదేశాల్లో స్థానికులు, వ్యాపారులకు ఉపాధి కలి గేలా ప్రతిపాదిస్తాం. ఖాళీ స్థలాల్లో షాపింగ్ కాంప్లెక్స్‌లు అందుబాటులోకి తెచ్చేందుకు యోచిస్తున్నాం.
- ఈవో భాస్కర్‌రావు (యాదగిరిగుట్ట, దేవస్థానం)

ప్రజా సమస్యలపై సీపీఎం పోరుబాట

● పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి



ఈదులూరులో జెండాను ఊపి పాదయాత్ర ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

కట్టంగూరు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం రాజీలేని పోరాటం చేస్తుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలో నెలకొన్న సమస్యలపై సీపీఎం మండల కమిటీ చేపట్టిన పాదయాత్రను మండలంలోని ఈదులూరు గ్రామంలో ఆయన ప్రారంభించి మాట్లాడారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపై పోరాడేది ఒక్క సీపీఎం మాత్రమేనని అన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా ప్రజా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతవాదాన్ని పెంచి పోషిస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి 18 నెలలు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. పాదయాత్ర మండలంలోని ఈదులూరు, పందెనపల్లి, గార్లబాయిగూడెం, చెర్వుఅన్నారం మీదుగా సాగింది. అసిఫ్‌నగర్ కాల్వ ద్వారా నీటిని అందించి చెరువులు, కుంటలు నింపి కట్టంగూరు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, నాయకులు పెంజర్ల సైదులు, రామస్వామి, గంజి మురళి, బొజ్జ చిన్నవెంకులు, సురేందర్, రవీంద్రచారి, రామకృష్ణ, కట్ట బక్కయ్య, లక్ష్మీనారాయణ, నాగయ్య, జాల రమేష్, రాములు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

'శాలిగౌరారం'లోకి భారీగా వరద



శాలిగౌరారం ప్రాజెక్టులోకి భారీగా వస్తున్న నీరు

● మండు వేసవిలో పెరిగిన వరద

శాలిగౌరారం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లాలో మధ్యతరహా ప్రాజెక్టులో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఇటీవల హైదరాబాద్‌లో కురిసిన వర్షాలకు మూసీ నది ప్రవహిస్తోంది. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం పల్లివాడ మూసీ నది ఆనకట్ట నుంచి ఫీడర్ ఛానల్ ద్వారా శాలిగౌరారం ప్రాజెక్టులో దాదాపు రెండున్నర ఫీట్ల నీరు వస్తుంది. ఫీడర్ ఛానల్‌కు అనుసంధానంగా ఉన్న చెరువులు, కుంటలు ఇప్పటికే నిండి అలుగుపోస్తున్నాయి. నిన్నటి వరకు డెడ్ స్టోరేజీగా ఉన్న శాలిగౌరారం ప్రాజెక్టులో ఈ వరద నీటి రాకతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఫీడర్ ఛానల్ ద్వారా అక్రమంగా నీటిని వినియోగించే వారిని గుర్తించి నీటి పారుదలశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

బెనిఫిట్స్ ఎప్పుడిస్తారు?

(7వ పేజీ తరువాయి)

అధికారులకు, నాయకులకు వినతిపత్రాలు అందజేశారు. కలెక్టరేట్ లో నిర్వహించే 'ప్రజావాణి'లో అర్జీలు సైతం ఇచ్చారు. అయినా ప్రభు త్వం నుంచి స్పందన లేకపోవడంతో వయోవృద్ధులైన వీరు మానసిక వే దనకు గురవుతున్నారు. అలాగే 129 మంది ఉద్యోగ విరమణతో పాటు అప్పటికే ఉన్న మరికొన్ని ఖాళీలతో కలిపి జిల్లాలో అంగన్‌వాడీ టీచర్ల, ఆయాల ఖాళీల సంఖ్య భారీగా పెరిగింది. దీంతో ఇన్‌చార్జీలతో నడుస్తున్న ఆయా కేంద్రాల్లో సేవలు అందక పిల్లలు బాలింతలు, గర్భిణులు సైతం ఇబ్బందులకు గురవుతున్నారు.

యాదాద్రి జిల్లాలో 901 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. 45,700 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో 36,084 మంది ఆరేళ్లలోపు చిన్నారులు 5,024మంది గర్భిణులు, 4,392 మంది బాలింతలు ఉన్నారు. ప్రస్తుతం 57టీచర్ల పోస్టులు, 263 ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ హామీని నిలుపుకోవాలి



ఉద్యోగ విరమణ పొందిన వెంటనే బెనిఫిట్స్ ఇస్తామనే హామీని ప్రభుత్వం నిలుపుకోవాలి. టీచర్లకు రూ.2లక్షలు, ఆయాలకు రూ.1 రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంపుపై మంత్రి సీతక్క ఇచ్చిన హామీని నెరవేర్చాలి. టీచర్ల రూ.13,650, ఆయాలకు రూ.7800 వేతనాలను సవరించి కనీస వేతన చట్టం వర్తింపజేయాలి.

సీహెచ్.రమాకుమారి, అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ యాదాద్రి కార్యదర్శి

త్వరలోనే బెనిఫిట్స్ అందుతాయి



విశ్రాంత అంగన్‌వాడీ టీచర్ల, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరలోనే అందుతాయి. సాంకేతిక సమస్యలతోనే బెనిఫిట్స్ విడుదలలో ఆలస్యం నెలకొంది. ఇటీవలే ఆ సమస్యలను పరిష్కరించాం. ఈనెల చివరిలోపు బెనిఫిట్స్ బ్యాంక్ ఖాతాల్లో జమవుతాయి. ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదు.

-నరసింహారావు, యాదాద్రి జిల్లా సంక్షేమ అధికారి

రాత్రికి రాత్రే అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు



మర్రిగూడ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని మేటి చందాపురంలో వివాదాస్పందంగా ఉన్న స్థలంలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు కోసం పనులు నిర్వహిస్తున్న సంగతి విదితమే. అయితే శుక్రవారం మండల ఉన్నతాధికారులు పనులు చేపడుతున్న సంఘటన స్థలానికి చేరుకొని పనులు నిలిపి వేయాలని మాజీ సర్పంచ్‌కు తెలిపారు. దాంతో పనులు నిలిపివేయడంతో శుక్రవారం రాత్రి 12 గంటలకు పనులు నిర్మాణం చేపడుతున్న దిమ్మెపై అంబేడ్కర్ విగ్రహం చేపట్టారు. అధికారుల ఆదేశాలను పాటించకుండా విగ్రహం ఏర్పాటు చేయడంపై ఆ గ్రామంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

యాదగిరీశుడికి శాస్త్రోక్తంగా నిత్య పూజలు



కొండపై విష్ణుపుష్కరిణీలో తెప్పోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి దివ్యక్షేత్రంలో శనివారం శాస్త్రోక్తంగా నిత్య పూజలు జరిగాయి. సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపిన అర్చకులు గర్భగుడిలో కొలువుదీరిన స్వయంభువులను, సువర్ణ ప్రతిష్టా మూర్తులను వేదమంత్రోచ్చరణలు, మంగళవాయిద్యాల నడుమ పంచా మృతాలతో అభిషేకించి తులసీ దళాలతో అర్చించారు. ప్రాకార మం డపంలో సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో వైభ వంగా చేపట్టారు. అష్టభుజి ప్రాకార మండపంలో స్వామి అమ్మవారిని ముగ్ధమనోహరంగా అలంకరించి ప్రత్యేక వేదికపై తీర్చిదిద్ది సుదర్శన శతక పఠనాలతో హవనం నిర్వహించారు. అనంతరం గజవా హన సేవలో ఊరేగించి విశ్వక్సేనుడి తొలిపూజలతో నిత్య తిరుక ల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో చేపట్టారు. సాయంత్రం ప్రధానాలయ ముఖ మండపంలో దర్బారు సేవోత్సవం చేపట్టిన ఆచార్యులు సాయంత్రం అలంకార వెండిజోడు సేవలు, సహస్రనామార్చనలు జరిపారు. పాత గుట్ట ఆలయంలో నిత్య కైంకర్యాలు వేదమంత్రాలు మంగళవాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించిన అర్చకులు సాయంత్రం వెండీ జోడు సేవలు, సహస్రనామార్చనలు జరిపారు. శివాలయంలో పర్వతవర్ధిని సమేతా రామలింగేశ్వరస్వామికి మహామడపంలో స్పటికమూర్తులకు నిత్యారాధనలు, యాగశాలలో నిత్య రుద్రహవన పూజలు శైవాగమ పద్ధతిలో కొన సాగాయి. వివిధ విభాగాల ద్వారా ఆలయ ఖజానాకు రూ. 35,25,556 ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ. భాస్కర్‌రావు తెలిపారు.

స్వామివారి తెప్పోత్సవం

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి దివ్యక్షేత్రంలో శనివారం స్వామివారి తెప్పోత్సవం (ఉడిపోత్సవం) వైభవంగా కొనసాగింది. ప్రతి ఏటా చైత్ర మాసం పౌర్ణమి రోజున వేడుక నిర్వహిస్తారు. తొలుత స్వామి అమ్మవారిని దివ్యమనోహరంగా అలంకరించి తిరువీధుల్లో ఊరేగించారు. కొండపైన విష్ణుపుష్కరిణిలో వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా తెప్పోత్సవం ఆలయ పూజారులు చేపట్టారు. శ్రీమన్నారయణుడి చేరేందుకు సంసార సాగరాన్ని దాటేం దుకు భక్తి నావ ద్వారా ఆవలి ఒడ్డుకు చేరి ముక్తిని పొందుతామని సూచించేదే తెప్పోత్సవమని కార్యక్రమ విశిష్టతను ఆలయ ప్రధానార్చకుడు నల్లందీగల్ లక్ష్మీనరసింహచార్యులు వివరించగా సుమారు గంటన్నర పాటు ఉత్సవం వేడుకగా కొనసాగింది. వేడుకలో ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో ఏ. భాస్కర్‌రావు, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ప్రధానార్చకుడు కాందూరి వెంకటాచార్యులు బృందం, ఏఈవోలు ప్రతాప నవీన్‌కుమార్‌శర్మ, గజ్వేల్లి రమేష్‌బాబు, రఘు, జూశెట్టి క్రిష్ణ, పర్యవేక్షకులు నాగుల మహేష్, రామారావునాయక్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

మాకు పునరావాసం కల్పించాలి



పనులు అడ్డుకుంటున్న వెంకేపల్లి గ్రామస్తులు

మర్రిగూడ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పునరావాసం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని వెంకేపల్లి గ్రామ భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలో వెంకేపల్లి భూ నిర్వాసితులు డిండి ఎత్తిపోతల పథకంలో చర్లగూడెం రిజర్వాయర్ పనులకు యంత్రాలతో మట్టిని తవ్వి తరలిస్తుండగా శని వారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకేపల్లి గ్రామంలో 540 మందికి పునరావాసం కల్పించలేదన్నారు. అర్హులైన 50 మంది లబ్ధిదారులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇవ్వలేదన్నారు. 80 ఎకరాల్లో 50 మంది రైతులకు పునరావాసం, నష్టపరిహారం ఇవ్వకుండా పనులు చేపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చింతపల్లి మండలంలోని మాదాపురం గ్రామంలో ప్రభుత్వ భూమిలో పునరావాసం కల్పిస్తామని ఇంతవరకూ కల్పించలేదని బాధితులు వెల్లడించారు. మా సమస్యలు పరిష్కరించలేదంటూ ఉదయమే మట్టి తవ్వకాలకు వచ్చిన వాహనాలను అడ్డుకున్నారు. మాకు న్యాయం జరిగే వరకు పనులు నిర్వహించేది లేదని స్పష్టం చేశారు. దీంతో పనుల కోసం వచ్చిన యంత్రాలు వెనెక్కి వెళ్లిపోయాయి.

మిర్యాలగూడ చిన్నారులకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు



గిన్నిస్‌బుక్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్లతో సిరిమువ్వ నాట్యాలయ చిన్నారులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన సిరిమువ్వ నాట్యాలయానికి చెందిన 31 మంది చిన్నారులు నృత్యంలో గిన్నిస్‌బుక్ వరల్డ్ రికార్డు సాధించారు. నాట్యాలయ గురువు కలకొండ రాము ఆధ్వర్యంలో 2023 డిసెంబర్‌లో గచ్చిబౌలిలో కూచిపూడి మహబృందం వివిధ ప్రాంతాలకు చెందిన 4,218 మంది కళాకారులతో నాట్యం ప్రదర్శించారు. ఇందులో మిర్యాలగూడ విద్యార్థులకు 31 మంది నృత్యబృందానికి గిన్నిస్‌బుక్‌లో చోటు దక్కింది. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ పరిషత్‌లో జరిగిన సభలో ప్రముఖ నాట్యగురువు పసుమర్తి శేషుబాబు, వేదాంత వెంకటశర్మ, సీరియల్ ఆర్టిస్ట్ జ్యోతి రెడ్డి చేతుల మీదుగా సిరిమువ్వ నాట్యాలయ చిన్నారులకు, గురువు కలకొండ రాముకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ మిర్యాలగూడకు చెందిన చిన్నారులు గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డు సాధించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్‌లో వారు మరిన్ని అవార్డులు సాధించే విధింగా విద్యార్థులను నాట్యంలో తీర్చిదిద్దుతామని అన్నారు. గిన్నిస్ బక్ రికార్డు సాధించిన చిన్నారులను మిర్యాలగూడ డివిజన్ డ్యాన్స్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లుగుబెల్లి వెంకట్ చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపారు.

సర్వేల్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సర్వేల్ గురుకుల పాఠశాలలో కుటుంబ సభ్యులతో పూర్వవిద్యార్థులు

సంస్థాన్‌నారాయణపురం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాలలో 1975 సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 50 ఏళ్ల తర్వాత సర్వేల్ గురుకులంలో శనివారం కలుసుకున్నారు. ఈ సమ్మేళన కార్యక్రమానికి 40మంది కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. 50ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో ఒకరినొకరు ఆప్యా యంగా పలకరించుకుంటూ నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. పాఠశాలలో అప్పట్లో తాము చదివిన తరగతి గదులను సందర్శించారు. సహచర మిత్రుడు భట్టిప్రోలు భాస్కర్‌రావు ఏర్పాటు చేసిన సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో సర్వేల్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

స్థిరంగా రిజిస్ట్రేషన్ల ఆదాయం

(7వ పేజీ తరువాయి)

వ్యాల్యూను కూడా పెంచింది. దీంతో స్టాంప్ డ్యూటీ పెరగడంతో ఆస్తుల కొనుగోలుదారులు అటూ కొనుగోళ్లకు ఇటూ రిజిస్ట్రేషన్లకు ముందుకు రాలేదు. ఈ నేపథ్యంలో మున్ముందు రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను బట్టి కొనుగోళ్ల పుంజుకునే అవకాశాలు ఉన్నాయి. లేఅవుట్‌లు చేసే రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. అక్రమ లేఅవుట్లా? సక్రమమా? అని అధికారులు ఎప్పటికప్పుడు తేల్చిచెబితే రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ప్రజలకు పూర్తిస్థాయి నమ్మకం ఏర్పడే అవకాశం ఉంది. కానీ, సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ప్రజలకు నమ్మకం కలగడం లేదు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు అనుగుణంగా ఈ ఏడాది రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకునే అవకాశం ఉంది.

కలిసొచ్చిన ఎల్ఆర్ఎస్

రియల్ ఎస్టేట్ వ్యాపారం రెండు మూడు నెలల క్రితం వరకు పెద్దగా లేకపోవడం ఆస్తుల క్రయవిక్రయాలపై ప్రభావం చూపింది. కరువు ప్రభావంతో ప్రజల వద్ద డబ్బు లేకపోవడంతోనూ రియల్ ఎస్టేట్ వ్యాపారం పడిపోయింది. అయితే ప్రభుత్వం ఆ తరువాత 25శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించడంతో చాలా మంది దీన్ని సద్వినియోగం చేసుకున్నారు. మరో నెల రోజుల పాటు రాయితీతో ఈ అవకాశం కల్పించడంతో రిజిస్ట్రేషన్ల సంఖ్య పెరగనుంది. ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు, కొనుగోలుదారులకు, విక్రయదారులకు అవగాహన అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. ఎల్ఆర్ఎస్‌కు మరో నెల గడువు పొడిగించినందున రిజిస్ట్రేషన్లు పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. ఎల్ఆర్ఎస్ కారణంగా స్టాంప్ డ్యూటీతో సంబంధిత శాఖకు కొంతలో కొంత ఆదాయం కలిసి వచ్చింది. ఇంకా ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ముందుకు రావాలని ప్రభుత్వం పదేపదే విజ్ఞప్తి చేస్తోంది. మొత్తానికి స్టాంపులు రిజిస్ట్రేషన్‌శాఖ ఆదాయం గణనీయంగా పడిపోకుండా ప్రణాళికా ప్రకారం ముందుకు సాగడంతో స్వలంగా రాబడి పెరిగింది. తాజాగా, చౌటుప్పల్, భువనగిరిలో స్లాట్ బుకింగ్ నూతన విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. నూతన విధానంతో 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్లు పూర్తికానున్నాయి. ప్రస్తుతం ప్రతీ రోజు 48 స్లాట్లు బుకింగ్ చేసుకునే వీలుంది. ఈ విధానం కారణంగా రిజిస్ట్రేషన్లలో పారదర్శకత పెరుగుతుంది. మున్ముందు స్లాట్ల బుకింగ్ సంఖ్య మరింత పెరిగే అవకాశం కూడా ఉంది. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టుగా రెండు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నూతన విధానం అమలవుతుండగా, త్వరలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ విధానం అమలుకానుంది.

ఆలయ నిర్మాణానికి మంత్రి రూ.2లక్షల విరాళం

కనగల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ జిల్లా కనగల్ మండలంలోని బుడమర్లపల్లి గ్రామ సీతారామచంద్రస్వామి ఆలయానికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రూ.2లక్షల విరాళం ఇచ్చారు. ఈ మొత్తఆన్ని మాజీ జడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి ఆలయ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. గతేడాది రూ.3.30 లక్షలతో కలుపుకుని మొత్తంగా ఆలయానికి మంత్రి రూ.5.30 లక్షల విరాళాన్ని అందించినట్లు తెలిపారు. మంత్రి ఆర్థిక సహకారాన్ని అందించడంపై కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మర్రిగూడ, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని సద్విని యోగం చేసుకోవాలని మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలుసంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలం లోని పలు గ్రామాల్లోని చెందిన వారికి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవీందర్, వెంకటంపేట బాలయ్య, అజిత్ రెడ్డి, అలివేలు, అనిల్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న, ప్రశాంత్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని యాంటీ నార్కోటిక్ సోల్జర్, మోటివేషనల్ స్పీకర్ గూడూరు అంజిరెడ్డి అన్నారు. చెర్వుగట్టులోని గురుకుల కాలేజీ విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలు మీ విలువైన జీవితాన్ని నాశనం చేస్తాయన్నారు. ఈ సదస్సులో హెచ్ఎం బాలాజీ, టీచర్లు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు చట్ట సవరణను ఉపసంహరించుకోవాలి



మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఐ నాయకులు

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. వక్ఫ్‌బోర్డు చట్టం సవరణను నిరసిస్తూ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం సీపీఐ ఆధ్వర్యంలో పట్టణం లోని సుభాష్ విగ్రహం వద్ద ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం లౌకిక విధానాలను తిలోదకాలు ఇచ్చి మనువాదాన్ని తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు. వందేళ్లుగా ఉన్న వక్ఫ్ ఆస్తులను తమ ఆధీనంలోకి తీసుకునేందుకే పార్లమెంటులో సవరణలు చేస్తూ కొత్తచట్టం చేసిందని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పబ్బు వీరస్వామి, గాదపాక రమేష్, ఎస్.కె మదారు, ముండ్ల ముత్యాలు, కేఎస్ రెడ్డి, అక్కలయ్య భద్రయ్య, సుజాత, విజయ, మాధవి తదితరులు పాల్గొన్నారు.

గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలి

నల్లగొండరూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరానికి అనుగుణంగా గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎల్‌బీసీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రంలో కాంటాలు వేయడానికి అవసరమైన గన్నీ బ్యాగులు అందడం లేదని రైతుల ఆవేదన చెందుతున్నారని తెలిపారు. పాత బ్యాగులు రావడంతో వరి ధాన్యం ఎక్కువ నష్టం జరుగుతుందని అన్నారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కాంటా వేసి మిల్లులకు పంపించాలని అన్నారు. అంతేకాక కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, నాయకులు తుమ్మల పద్మ, దండంపల్లి సరోజ, ఉట్కూరు మధుసూదన్‌రెడ్డి, అరుణ, సైదాచారి, రవీందర్, యాదయ్య మల్లేష్ పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలి


వ్యవసాయ కూలీలతో మాట్లాడుతున్న నారి అయిలయ్య

నార్కట్ పల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పెంచిన గ్యాస్ ధరను తగ్గించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య డిమాండ్ చేశారు. నార్కట్‌పల్లి మండలంలోని దాసరిగూడెంలో శనివారం నిర్వహించిన వ్యవసాయ కూలీల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.50లు పెంచడం ద్వారా ప్రస్తుతం రూ.876లు ఉన్న ధర రూ.905లకు చేరిందన్నారు. ఫలితంగా పేద, మధ్య వర్గాల ప్రజలపై భారం పడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పెట్రోలు, డీజిల్ ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని అన్నారు. ఆరు వారాలుగా ఉపాధి పనులు చేసిన కూలీలకు డబ్బులు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని అయిలయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చెర్కు పెద్దులు, దండు నాగరాజు, పరస పద్మ, గుండాల రాములు, నర్సిరెడ్డి, ధనమ్మ, రమ్య, రాములు, సునీత, రాణి, మంజుల, జానమ్మ, పద్మ, ధనలక్ష్మి, యశోదమ్మ పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీతో పేదల కుటుంబంలో ఆనందం

చండూరు రూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడంతో ప్రతీ పేదవాడి కుటుంబంలో ఆనందం వ్యక్తం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి నకిరేకంటి లింగస్వామి, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు పిస్సింటి నరేందర్‌రెడ్డి అన్నారు. గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కొండాపురం, బోడంగిపర్తి గ్రామాల్లో బీజేపీ నాయకులు ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామంలోని రేషన్ దుకాణాలను, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీ పథకం కేంద్రప్రభుత్వం, మోదీ చలవే అని, పెద్దోళ్లు తినే బియ్యం పేదోళ్లు తింటున్నారని సంతోషం వ్యక్తం చేశారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రయ్య, సిలివేరు వెంకన్న, కట్కూరి రామలింగయ్య, సరికొండ సైదులు, బరిగెల లింగస్వామి, మహేష్ శివరాత్రి వెంకన్న, గిరి శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

చండూరు రూరల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్య లభిస్తుందని కస్తాల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నాంపల్లి సైదులు అన్నారు. మండలపరిధిలోని కస్తాల గ్రామంలో శనివారం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి శిక్షణ పొంది సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నర్మద, అంగన్‌వాడీ టీచర్ కల్యాణి, గ్రామస్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వెంకటరమణను అభినందించిన సీఎం


వెంకటరమణను అభినందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

నల్లగొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన నల్లగొండ పట్టణానికి చెందిన దాది వెంకటరమణను ముఖ్యమంతి రేవంత్‌రెడ్డి అభినందించారు. కుటుంబ సభ్యులు రమాదేవి, శ్రీనివాస్‌రావుతో కలిసి వెంకటరమణ శనివారం హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో ఆయన్ను కలిశారు. రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించిన వెంకటరమణను సీఎం అభినందించి కుటుంబ నేపథ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం వెంకటరమణ జహీరాబాద్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. ఇప్పటి వరకు ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఇటికాల సాత్విక్‌రెడ్డి, అఖిల్‌రెడ్డి, వాసుదేవ్, ఇటికాల రమణారెడ్డి ఉన్నారు.

మొరిశెట్టిని పరామర్శించిన చేగోటి

రామగిరి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఇటీవల అనారోగ్యానికి గురైన మాజీ కౌన్సిలర్ మెరిశెట్టి నాగేశ్వర్‌రావును హిందూ సామ్రాట్ చేగోటి ప్రవీణ్‌కుమార్ శనివారం ఆయన నివాస గృహంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోని వ్యాపార లావాదేవీలు కొనసాగించాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

ఆసరా కోసం నిరీక్షణ!

- మూడేళ్లుగా పింఛన్ల కోసం ఎదురుచూపులు
- కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు


శాలిగౌరారంలో ఎంపీడీవో కార్యాలయం

శాలిగౌరారం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఆసరా పింఛన్ల కోసం అర్హులకు ఎదురుచూపులు తప్పడం లేదు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బోదకాలు వ్యాధిగ్రస్థులు మూడేళ్లుగా పింఛన్ల కోసం నిరీక్షిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదిక్షణలు చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము పింఛన్లకు అర్హులమైనా పింఛన్లు రాక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శాలిగౌరారం మండలంలో అర్హులైన వారు 455మంది పింఛన్లకోసం దరఖాస్తు చేసుకున్నారు. తాము పింఛన్లకు అర్హులమైనా ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు. అర్హులైన వారు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రతీ రోజు మీసేవకు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్తున్నారు. గతంలో కొన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులకు దగ్గరగా ఉన్న వారు అనర్హులైనా ఇప్పించారని, అర్హులైన తమకు పింఛన్లు అందడం లేదని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాదిన్నర కావస్తున్నా కొత్త పింఛన్ల మంజూరీ జాడే లేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఎంతో మంది అర్హులు పింఛన్ల కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా ఆసరా పింఛన్లకు సంబంధించిన వెబ్‌సైట్ జూన్ 2022న క్లోజ్ అయినట్లు సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు. ఆసరా పింఛన్ల వెబ్‌సైట్ ప్రారంభం కాగానే దరఖాస్తు చేసిన వారందరి పేర్లు నమోదు చేసి పింఛన్ల మంజూరీ చేస్తామని అధికారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెబ్‌సైట్ పునరుద్ధంచాలని, అర్హులకు పింఛన్లు వచ్చేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలి


ఆసరా పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరూ స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు ప్రభుత్వం ఆన్‌లైన్‌లో వెబ్‌సైట్ తెరవగానే అందులో నమోదు చేస్తాం. ఇప్పటి వరకు వివిధ పింఛన్ల కోసం శాలిగౌరారం మండల వ్యాప్తంగా 455 దరఖాస్తులు వచ్చాయి.

-గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంపీడీవో, శాలిగౌరారం

నాకు పింఛన్ మంజూరు చేయండి


నేను ఫైలేరియా బాధితురాలిని. నా భర్త మల్లయ్య దివ్యాంగుడు. పేద కుటుంబానికి చెందిన మాకు నలుగురు కుమారులు ఉండగా ముగ్గురు బతుకుదెరువు కోసం ముంబాయికి వెళ్లారు. ఒక కుమారుడు హైదరాబాద్‌కు వెళ్లాడు. మా జీవనోపాధికి ఎలాంటి ఆధారం లేదు. నాకు రెండేళ్ల క్రితం ఫైలేరియా (బోదకాలు) పింఛన్ వచ్చింది. ఒక నెలా ఇచ్చి పింఛన్ రద్దు చేశారు. దయచేసి నాకు తిరిగి పింఛన్ ఇప్పించండి.

- బత్తుల సైదమ్మ, ఫైలేరియా బాధితురాలు, పెర్కకొండారం, శాలిగౌరారం

పింఛన్ లేక పూట గడవడం కష్టంగా ఉంది


నా భర్త చనిపోయి మూడేళ్లయింది. నాకు ఇల్లు, భూమి లేదు. అద్దె ఇంటిలో ఉంటున్నాను. పింఛన్ కోసం దరఖాస్తు చేసి మూడేళ్ల కావస్తుంది. నాకు పూట గడవడం కష్టంగా ఉంది. నాకు ఎలాంటి ఆధారం లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాకు ఫించన్ మంజూరీ చేసి నన్ను ఆదుకోవాలి.

- సిరందాసు విజయలక్ష్మి, వితంతువు, శాలిగౌరారం

ఎల్లమ్మ ఆలయంలో నవగ్రహ శాంతిపూజ

కనగల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయంలో చైత్రమాస పౌర్ణమి పురస్కరించుకుని ముఖ్య అర్చకులు నాగోజు మల్లాచారి ఆధ్వర్యంలో అర్చకబృందం శనివారం ఉదయం అమ్మవారికి విశేష అలంకరణలు చేశారు. పంచామృత అభిషేక పూజలను ఘనంగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పలువురు భక్తులు నవగ్రహాలకు శాంతి పూజలను జరిపించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకట్ రెడ్డి, ఈవో జయరామయ్య ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలి

నకిరేకల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని వీహెచ్‌టీఎస్ జాతీయ కోర్ కమిటీ వైస్‌చైర్మన్ అందె రాంబాబు డిమాండ్ చేశారు. నకిరేకల్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన నియోజకవర్గ దివ్యాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులకు నెలకు రూ.6వేలు, ఇతర పింఛన్‌దారులకు రూ.4 వేల చొప్పున హామీల ప్రకారం పెంచి ఆదుకోవాలన్నారు. దివ్యాంగులకు స్వయం ఉపాధి కింద రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వీహెచ్‌టీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొత్త వెంకన్నయాదవ్, నాయకులు ఇందిరాచౌదరి, దొడ్డయ్య, వెంకన్న, మాధవరెడ్డి, సైదులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ విజయోత్సవ ర్యాలీ


నాంపల్లి హనుమాన్ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

నాంపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నాంపల్లి మండల కేంద్రంలో హిందూ సంఘాల ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి యువకులు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. పురవీధుల్లో అంగరంగా వైభవంగా యువకుల కేరింతల నడుమ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పూల వెంకటయ్య, దాచేపల్లి నర్సింహ, కోట రఘునందన్, పెద్దిరెడ్డి అనంతరెడ్డి, నాంపల్లి సంజీవ, నాంపల్లి సతీష్, జైపాల్‌రెడ్డి, సంజీవ, మహేష్‌గౌడ్, శ్రీశైలం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

● నార్కట్‌పల్లి మండలంలోని ప్రసిద్ధ శైవక్షేత్రం చెర్వుగట్టుపై ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక సిందూరం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. వడమాల వేసి ఆకుపూజలు చేశారు. అధిక సంఖ్యలో హనుమాన్ భక్తులు, మాలధారులు స్వామివారి పూజలో పాల్గొని అర్చకుల ఆశీస్సులు అందుకున్నారు.

పెండింగ్ ఐదు డీఏలను వెంటనే విడుదల చేయాలి


పెన్షనర్లను సన్మానిస్తున్న సంఘం నాయకులు

నల్లగొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లను పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలను వెంకటనే విడుదల చేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నల్లగొండ తాలూకా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గజవెల్లి సత్యం, యాదవాసుదేవ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ భవన్‌లో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. పీఆర్‌సీ రిపోర్టును తీసుకొని వెంటనే అమలు చేయాలని, పెన్షనర్లకు ఈహెచ్ఎస్‌ను త్వరగా అమలుచేయాలని కోరారు. అనంతరం ఇటీవల కోదాడలో జరిగిన రాష్ట్రస్థాయి నాటక పోటీల్లో ద్వితీయ బహుమతి అందుకున్న సత్యంను, ఫాస్ట్ వాకింగ్ పోటీల్లో ద్వితీయ బహుమతి పొందిన రమేష్‌లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జెల్లా శ్రీశైలం, పుల్లయ్య, రంగయ్య, సుధాకర్, రమేష్, భిక్షం అలీ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలి

శాలిగౌరారం, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, జై బాపు జై భీమ్ సంవిధాన్ అభియాన్ మండల కోఆర్డినేటర్ భూపతి వెంకన్నగౌడ్ అన్నారు. మండలంలోని అంబారిపేట గ్రామంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మాగాంధీతో పాటు బాబా సాహెబ్ అంబేడ్కర్‌లను బీజేపీ, ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కృషి చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, జిల్లా కార్యదర్శి గుని వెంకటయ్య, మండల అధికార ప్రతినిధి బోడ విజయ్, నాయకులు పెరుమాండ్ల నరేష్, బోడ అరుణ్‌కుమార్, నోముల జనార్దన్, ఇంతియాజ్, గుండ్లపెల్లి సైదులు, రమేష్, గోపీనాథ్, సాయి, లింగస్వామి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

సన్నధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తాం

● పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల


కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న నాగరత్నం రాజు

నల్లగొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడంతో పాటు సన్నధాన్యానికి క్వింటాళ్లకు రూ.500బోనస్ చెల్లిస్తామని గొల్లగూడ పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగతర్నం రాజు అన్నారు. శనివారం మండలంలోని దోమలపల్లి, అన్నెపర్తి గ్రామాల్లో మంత్రి కోమటిరెడ్డి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు. సన్నధాన్యం తీసుకువచ్చిన రైతులు బోనస్ పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు దేప వెంకట్‌రెడ్డి, సయ్యద్ హాషం, రుద్రాక్షి వెంకన్న, మందడి వెంకట్‌రెడ్డి, చింత ఎల్లయ్య, దోటి అంజయ్య, సెక్రటరీ అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి


నకిరేకల్‌లో సురేష్‌కు సంతాపం తెలుపుతున్న ఫొటోగ్రాఫర్లు

కనగల్, నకిరేకల్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): నల్లగొండ పట్టణంలోని మణికంఠ కలర్ ల్యాబ్ ఓనర్ గద్దెపాటి సురేష్‌ను హత్యచేసిన దుండగులను పోలీసులు పట్టుకుని కఠినంగా శిక్షించాలని కనగల్ మండల ఫొటో గ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు జెట్టి రాజు డిమాండ్ చేశారు. కనగల్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంతో మంచి వ్యక్తి సురేష్ హత్యకు గురికావటం బాధాకరమన్నారు. సమావేశంలో ఫొటోగ్రాఫర్ల సంఘం ప్రధాన కార్యదర్శి దొంతగోని నాగరాజు, సభ్యులు శ్రీహరి, యాదగిరి, మహేష్ పాల్గొన్నారు.

●నకిరేకల్‌లో ఫొటో, వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని మెయిన్ సెంటర్‌లో ఆయన చిత్రపటం వద్ద సంతాపం తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్, సీనియర్ ఫొటోగ్రాఫర్లు వేణుమాధవ్, మనోహర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దైద రవీందర్ మృతదేహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వైభవంగా సీతారామచంద్రస్వామి ఏకాంత సేవలు


స్వామి వారి ఏకాంత సేవలో పాల్గొన్న భక్తులు

శాలిగౌరారం, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): శాలిగౌరారం ప్రాజెక్టు సమీపంలోని సీతారామచంద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం అర్ధరాత్రి ఏకాంత సేవలతో ముగిశాయి. పది రోజుల పాటు వివిధ కార్యక్రమాలు ఆలయ ధర్మకర్త అర్చకులు శేషం రత్నమాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి పుష్పయాగం, ఏకాంత సేవలు కన్నుల పండువగా చేపట్టారు. భక్తులు తమ మొక్కులను తీర్చుకోవడానికి దేవత మూర్తులను గరుడవాహనం పై ఉంచి ఆలయం చుట్టూ ప్రదిక్షణలు చేశారు. దేవతమూర్తుల పల్లకిని భుజాన ఎత్తుకుంటే కోరుకున్న కోర్కెలు తీరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసంతో ఏకాంత సేవలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ సంఘటన్ ఆర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చాడ రమేష్‌చందర్‌రెడ్డి, ఝాన్సీ దంపతులు, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లకొండ పరమేష్, మాజీ ఎంపీటీసీ పాక రాములు, నాయకులు మాగి సైదులు, గౌర వీరయ్య, అర్చకులు శేషం ద్యానదంద్, శేషం శ్రీకాంత్, శేషం నర్సింహాచార్యులు, రామచంద్రచార్యులు, జగన్ మోహనాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి


ఎల్లారెడ్డిగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సీపీఎం నాయకులు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ధాన్యం కొనుగోళ్లను విజయవం తం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి బయ్యన్న డిమాండ్ చేశారు. శనివారం ఎల్లారెడ్డిగూడెంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సం దర్శించారు. ఈ కేంద్రానికి ఇప్పటి వరకు సుమారు 10వేల క్వింటాళ్ల ధాన్యం వస్తే కేవలం 2వేల క్వింటాళ్ల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. అకాల వర్షాలతో రైతులు నష్టపోకముందే ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని బయ్యన్న డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చెరుకు పెద్దులు, దండు రవి, నాగరాజు, సైదులు, శ్రీను, సత్యనారాయణ, రాములు, బిక్షం, రమణారెడ్డి, వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.లక్ష విరాళం అందజేత

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండపాకగూడెం గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ఇదే గ్రామానికి చెందిన మాడుగుల నాగేశ్వర్‌రావు రూ.లక్ష విరాళం అందజేశారు. ఈ మేరకు పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గ్రామస్థుల సమక్షంలో పాఠశాల ఉపాధ్యాయులకు అందజేశారు. తను చదువుకున్న పాఠశాలకు సాయం చేయడం సంతోషంగా ఉందని నాగేశ్వర్‌రావు అన్నారు. పాఠశాల హెచ్ఎం హెప్సిబా మాట్లాడుతూ గ్రామస్థుల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేస్తూనే విద్యార్థులకు మెరుగైన బోధన అందిస్తున్న ఫలితంగా 9 మంది విద్యార్థులకు గురుకుల పాఠశాలలో సీట్లు లభించాయని తెలిపారు. కార్యక్రమంలో మాడ్గుల యాదగిరిరావు, వెంగళ్‌రావు, కాంప్లెక్స్ హెచ్ఎం హిమజ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వ్యవసాయ నల్ల చట్టాలను రద్దుచేయాలి


రైతు సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న శ్రీశైలం

చిట్యాల, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండ శ్రీశైలం డిమాండ్ చేశారు. అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం చిట్యాలలో రైతు సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. నల్ల చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించి అమలు చేయడం లేదని విమర్శించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెట్టడమే కోసమే ప్రధానిమోదీ నల్ల చట్టాలను తెచ్చారని ఆరోపించారు. ప్రభుత్వం పట్టాదారు పాస్‌పుస్తకం కలిగిన ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని, రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలు, కరువుతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, బొబ్బల సుధాకర్‌రెడ్డి, రాములు, రూపని ఇద్దయ్య, బెలిజ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	18004251442
యాదాద్రి	1800 425 7106
సూర్యాపేట	1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 66

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.138	225	245
సూర్యాపేట	రూ.145	190	220
నల్లగొండ	రూ.142	206	234

ఉష్ణోగ్రత గరిష్ఠం 38.0 । కనిష్ఠం 24.2

బెనిఫిట్స్ ఎప్పుడిస్తారు?


'ప్రజావాణి'లో దరఖాస్తులు ఇస్తున్న విశ్రాంత అంగన్‌వాడీలు

ఉద్యోగ విరమణ అనంతరం వచ్చే బెనిఫిట్స్ విడుదలలో జిల్లాల వారీగా ప్రభుత్వం చూపుతున్న తేడాతో విశ్రాంత అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ఆర్థిక ఇబ్బందులకు గురువుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన సేవలు లక్ష్యంగా ప్రభుత్వం నిర్దేశించిన 65 సంవత్సరాల కటాఫ్‌తో ఉమ్మడి జిల్లాలో జూలై 2024న పెద్ద సంఖ్యలో టీచర్లు, ఆయాలు ఉద్యోగ విరమణ పొందారు.

-(ఆంధ్రజ్యోతి,భువనగిరిటౌన్)

- విశ్రాంత అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల ఎదురుచూపు
- జిల్లాకో విధానాన్ని అనుసరిస్తున్న ప్రభుత్వం
- 129 మందికి రూ.74.50లక్షలు పెండింగ్

వారికి ప్రభుత్వం నెలలోపు రూ.లక్ష, ఆయాలకు రూ.50వేలు రిటైర్మెంట్ బెనిఫిట్‌గా ఇవ్వాల్సి ఉంటుంది. సూర్యాపేట, నల్లగొండ జిల్లాలో విశ్రాంత టీచర్లకు, ఆయాలకు సుమారు అందరికీ ఈ బెనిఫిట్స్ అందగా, యాదాద్రి జిల్లాలో మాత్రం నేటికీ విశ్రాంత టీచర్లకు, ఆయాలకు ఎవ్వరికీ డబ్బు అందలేదు. దీంతో వృద్ధాప్యంతో 65 సంవత్సరాలకు ఉద్యోగ విరమణ పొందినప్పటికీ తొమ్మిది నెలలుగా బెనిఫిట్స్ కోసం ఆందోళనలతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పని చేసినంత కాలం కనీస వేతనాలకు కూడా నోచుకోని తమకు కనీసం రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను కూడా సకాలంలో ఇవ్వకుంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు.

తొమ్మిది నెలలుగా ఎదురుచూపు

రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం యాదాద్రి జిల్లా విశ్రాంత అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తొమ్మిది నెలలుగా ఎదురుచూస్తున్నారు. జూలై 2024లో ఉద్యోగ విరమణ పొందిన 20 మంది టీచర్లకు రూ.లక్ష చొప్పున రూ.20లక్షలు, 109 మంది ఆయాలకు రూ.50వేల చొప్పున రూ.54.50లక్షలు మొత్తంగా 129 మంది విశ్రాంత ఉద్యోగులకు రూ.74.50 లక్షలు బెనిఫిట్స్‌గా రావలసి ఉంది. దీంతో బెనిఫిట్స్ కోసం విశ్రాంత ఉద్యోగులు పలు పర్యాయాలు ధర్నాలు, దీక్షలు, ఆందోళనలు చేశారు..

- మిగతా 9వ పేజీలో...

బెనిఫిట్స్ కోసం తిరుగుతున్నాం



రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం తొమ్మిది నెలలుగా అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాం. సంవత్సరాలపాటు పనిచేసినప్పటికీ కనీస వేతనం కూడా ఇవ్వని ప్రభుత్వం ఉద్యోగ విరమణ బెనిఫిట్స్‌ను కూడా అంతంతమాత్రంగానే ఇస్తోంది. ఆ కొద్దిపాటిని కూడా సకాలంలో ఇవ్వకుండా వేధిస్తుండటం అన్యాయం. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించాలి.

- ఉపేంద్ర, విశ్రాంత అంగన్‌వాడీ టీచర్, మోత్కూర్

స్థిరంగా రిజిస్ట్రేషన్ల ఆదాయం



ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖకు గత ఆర్థిక సంవత్సరంలో ఆదాయం స్థిరంగా ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2024-25 ఆర్థిక సంవత్సరంలో అదనంగా రూ.7కోట్లు మాత్రమే సమకూరాయి. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.412,37,19,250 ఆదాయం రాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్చి చివరి నాటికి రూ.419,49,18,168 సమకూరాయి. ప్రభుత్వ ఖజానాకు ఆదాయం పెరగపోయినా, గతంతో పోలిస్తే ఆదాయం మాత్రం నిలకడగా ఉంది.

- (ఆంధ్రజ్యోతి,నల్లగొండ)

- గత ఏడాది కంటే స్వల్పంగా పెంపుదల
- తగ్గిన డాక్యుమెంట్లు, కలిసి వచ్చిన ఎల్ఆర్ఎస్
- మందకొడిగా రియల్ వ్యాపారం
- ఈ ఆర్థిక సంవత్సరంలో పుంజుకునే అవకాశం

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లా ల్లో 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,43,426 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు పూర్తి కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మార్చి చివరి నాటికి 1,38,729 డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్లు జరిగాయి. డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ తక్కువగా జరిగినా ఆదాయం మాత్రం పెరిగింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,697 డాక్యుమెంట్లు తక్కువగా రిజిస్ట్రేషన్ అయ్యాయి. అత్యధికంగా నల్లగొండ, సూర్యాపేట, యాదగిరిగుట్ట, దేవరకొండ ప్రాంతాల్లో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ జరిగింది. ఆ తరువాతి స్థానాల్లో చౌటుప్పల్, భువనగిరి, బీబీనగర్, కోదాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉన్నాయి.

మందకొడిగానే క్రయవిక్రయాలు..

ఉమ్మడి జిల్లాలో గత ఆర్థిక సంవత్సరంలో ఆస్తుల క్రయవిక్రయాలు మందకొడిగానే సాగాయి. హైదరాబాద్‌లో హైడ్రా దూకుడు ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ప్రభావం చూపింది. ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్న వెంచర్లపై ఆస్తుల కొనుగోలుదారుల్లో నమ్మకం సన్నగిల్లడంతో ప్లాట్ల కొనుగోలు కొంత మేర తగ్గింది. వెంచర్లకు అన్ని అనుమతులు ఉన్నాయా? చెరువు శిఖంలోనిదా? ప్రభుత్వ భూమినా? అసైన్డ్‌ల్యాండ్‌లో వెంచర్లు చేశారా? అని ప్రజలు ఆలోచించడంతోపాటు, ఆరా తీయడం పెరిగింది. ప్లాట్ల కొనుగోలుకు ఒకటికి రెండు సార్లు ఆలోచించి జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఇంటి స్థలాలు, అపార్ట్‌మెంట్ల ధరలు పెరగడం కూడా కొనుగోళ్లపై ప్రభావం చూపింది. ప్రభుత్వం మార్కెట్ ...

- మిగతా 9వ పేజీలో...

పారదర్శకంగా రిజిస్ట్రేషన్లు



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. ఎలాంటి అవినీతి, అక్రమాలకు చోటులేకుండా జవాబుదారీతనంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. ఎవరు కూడా మధ్యవర్తులను ఆశ్రయించకుండా సంబంధిత కార్యాలయాల్లోనే పని చేయించుకోవాలి. భువనగిరి, చౌటుప్పల్ కార్యాలయాల్లో నూతనంగా స్లాట్ బుకింగ్ విధానం చేపట్టాం. ఇది విజయవంతంగా కొనసాగుతోంది. త్వరలోనే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెడతాం.

- ఎస్.ప్రకాశ్, ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్

ఉమ్మడి జిల్లాలో 2023-24, 2024-25లో డాక్యుమెంట్లు, ఆదాయం ఇలా..

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం	2023-24 డాక్యుమెంట్లు	ఆదాయం	2024-25 డాక్యుమెంట్లు	ఆదాయం
నల్లగొండ	19,882	63,57,54,063	20,058	64,85,25,523
చౌటుప్పల్	9,264	54,77,76,162	9,034	58,16,87,668
యాదగిరిగుట్ట	21,939	46,86,76,323	16,909	45,52,99,354
భువనగిరి	10,462	46,64,18,934	9,075	45,23,67,658
సూర్యాపేట	17,464	44,01,20,454	18,707	41,20,98,250
కోదాడ	10,078	33,26,01,454	9,176	38,02,99,097
బీబీనగర్	9,804	31,84,90,916	9,181	29,73,11,343
మిర్యాలగూడ	8,965	29,06,52,200	9,464	29,45,54,859
దేవరకొండ	9,773	14,62,18,991	10,686	17,32,61,406
హుజూర్‌నగర్	6,088	12,66,90,065	6,007	15,06,99,098
నకిరేకల్	4,715	9,05,49,313	4,862	9,25,04,719
నిడమనూర్	5,445	8,45,87,410	5,718	8,53,26,522
మోత్కూర్	2,893	6,86,19,031	3,383	6,24,95,872
రామన్నపేట	3,551	5,94,35,316	3,333	5,59,04,434
చండూరు	3,097	4,70,67,949	3,128	5,25,33,195
మొత్తం	1,43,426	4,12,37,19,251	1,38,729	4,19,49,18,168

శోభాయమానంగా వీర హనుమాన్ విజయ యాత్ర



నల్లగొండ, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): వీర హనుమాన్ జయంతి సందర్భంగా భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విజయ యాత్ర శోభాయమానంగా సాగింది. జిల్లా కేంద్రంలోని పాతబస్తీ హనుమాన్ దేవాలయంలో అర్చకులు పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో అధిష్ఠింపజేశారు. ప్రత్యేక పూజల అనంతరం నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి కొబ్బరికాయ కొట్టి యాత్రను ప్రారంభించారు. యాత్ర పట్టణంలోని షేర్‌బంగ్లా, వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, క్లాక్‌టవర్, ఎన్జీ కళాశాల, వీటీ.కాలనీ పంచముఖ హనుమాన్ దేవాలయం వరకు సాగింది. భజరంగ్‌దళ్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కాషాయ జెండాలను చేతబూని జైశ్రీరామ్, జైహనుమాన్ అంటూ నినాదాలు చేశారు. దారి పొడవునా ప్రజలు నీరాజనాలు పలికారు. కాషాయ తోరణాలతో ముఖ్య కూడళ్లన్నీ నిండిపోయాయి. యాత్ర సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. వీటీ కాలనీ పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఉదయం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు భానుప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, చీగోటి ప్రవీణ్, పిల్లి రామరాజుయాదవ్, కన్నెబోయిన వెంకట్, నర్సింహ, కృష్ణ, యాదగిరి, మామిడి శ్రవణ్, పిల్లి కృష్ణ, గోలి మధుసూదన్‌రెడ్డి, కాశమ్మ, సంపత్ వర్మ, ఇరుగు శ్రీరామ్, ప్రకాశ్‌రెడ్డి, బత్తిని భాస్కర్, పాపిరెడ్డి, వంశీ, తదితరులు పాల్గొన్నారు.



చెర్వుగట్టులో ఘనంగా మాస కల్యాణం


చెర్వుగట్టుపై మాస కల్యాణం నిర్వహిస్తున్న అర్చక స్వాములు

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): పౌర్ణమి తిథిని పురస్కరించుకుని నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం స్వామివారి మాస కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను సన్నాయి వాయిద్యాల నడుమ ఆలయ మహామండపంలోకి చేర్చారు. అనంతరం ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సహార్చకులు సతీశ్‌శర్మ, సురేశ్ శర్మ, వేదపండితుల మంత్రోచ్చారణల నడుమ మాస కల్యాణం నిర్వహించారు. ఈ వేడుకను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.


జిల్లాను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి


మఖాన విత్తనాలు చల్లుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

త్రిపురారం ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): జిల్లాను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శనివారం మండలంలోని కంపసాగర్ వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో మఖాన ప్రయోగాత్మక సాగును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రైతులు ఒకే పంటపై ఆధారపడకుండా పంట మార్పిడి దిశగా వెళ్లాలన్నారు. ఒకే పంటను సాగు చేయడం వల్ల తెగులు సోకినప్పుడు రైతులు తీవ్రంగా నష్టపోతారని, అలా నష్టపోకుండా పంటల మార్పిడితో ఎక్కువ లాభాలు వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. సాధారణ పంటలు కాకుండా కొత్తరకం పంటలు సాగు చేయాలనే ఉద్దేశంతో జిల్లా నుంచి నలుగురు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల బృందాన్ని గత మార్చిలో బీహార్ రాష్ట్రంలోని దర్భంగ మఖాన స్టేషన్‌కు పంపించామన్నారు. ఈ బృందం అక్కడ మఖాన సాగును అధ్యయనం చేసి అక్కడి రైతులతో అనుభవాలను పంచుకున్నారని తెలిపారు. జిల్లాలో మఖాన సాగులో భాగంగా ప్రయోగాత్మకంగా కంపసాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో ముందుగా ఒక ఎకరం విస్తీర్ణంలో సాగును చేసేందుకు నిర్ణయించామన్నారు. అందుకు 10 కిలోల విత్తనం వినియోగిస్తున్నామన్నారు. పూర్తి సాంకేతికతను వినియోగిస్తూ కంపసాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రంతో పాటు, కట్టంగూరు రైతు ఉత్పత్తి సంస్థ ఆధ్వర్యంలో మూడు ఎకరాల్లో, నకిరేకల్ నియోజకవర్గంలో రెండు ఎకరాలు, కొండమల్లేపల్లిలో నాలుగు ఎకరాల్లో మఖాన సాగును చేపట్టనున్నట్లు తెలిపారు. మఖాన సాగుకు బీహార్ లాంటి రాష్ట్రంలో మాత్రమే వాతావరణం అనుకూలంగా ఉంటుందని, జిల్లా వాతావరణం అనుకూలంగా ఉంటుదా లేదా అనే అపోహలు ఉన్నాయని, వీటిన్నింటినీ పక్కన పెట్టి నూతన పంటల సాగుపై చర్యలు తీసుకోవడంలో భాగంగా తాము తొలి మెట్టు ఎక్కినట్లు భావిస్తున్నామన్నారు. ప్రయోగాత్మకంగా చేపడుతున్న మఖాన సాగులో 60 శాతం పంట దిగుబడి వచ్చినా ఇక్కడే ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే కట్టంగూరు రైతు ఉత్పత్తి సంస్థ సహకారంతో మహిళా బజార్లు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. జిల్లాలో వివిధ రకాల కొత్త పంటలు సాగు చేసేందుకు ఇక్కడి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని జిల్లాను వ్యవసాయ హబ్‌గా తీర్చిదిద్దేందుకు వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు, రైతులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నూతన పంటలు పండించేందుకు కొత్త వంగడాలను ఆవిష్కరించాలన్నారు. నూతన వ్యవసాయ పద్ధతులపై కంపసాగర్ వ్యవసాయ కేంద్రంతో పాటు కొండమల్లేపల్లిలోని కేవీకేలో క్షేత్రస్థాయి ప్రదర్శనలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్గానిక్ వ్యవసాయానికి అవకాశాలు ఉన్నందున కూరగాయలు, బత్తాయి, నిమ్మ, వంటివి పండించేందుకు తక్కువ ఎరువుల వినియోగం, ఎక్కువ దిగుబడులు సాధించేందుకు రైతులను క్షేత్రస్థాయి అధ్యయనానికి పంపిస్తామన్నారు. కొండమల్లేపల్లిలో బత్తాయి, నిమ్మ శాస్త్రీయపరంగా అధిక దిగుబడులు సాధించేలా పరిశోధన చేస్తున్నారని చెప్పారు. కంపసాగర్ వ్యవసాయ పరిశోధన క్షేత్రం దేశంలో ఎక్కడా లేనివిధంగా 1.90లక్షల క్వింటాళ్ల నూతన విత్తన ఉత్పత్తి చేస్తోందన్నారు. రైతు ఉత్పత్తిదారుల కేంద్రాలతో మాట్లాడి రైతు బజార్లు, ఆర్గానిక్ బజార్లు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, వ్యవసాయశాఖ జిల్లా అధికారి శ్రవణ్, కంపసాగర్ ఏఆర్ఎస్ హెడ్ డాక్టర్ లింగయ్య, కొండమల్లేపల్లి సీఆర్ఎస్ రాజాగౌడ్, శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారి అనంతరెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డును పరిరక్షించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ రాష్ట్ర నేత ఉజ్జిని రత్నాకర్‌రావు

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణకు ఉద్యమించాలని ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఉజ్జిని రత్నాకర్‌రావు పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలో ఆయన మాట్లాడారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు నేడు సమస్యలకు నిలయంగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ నిరంతరం అండగా నిలిచి పోరాడుతోందన్నారు. ఆన్‌లైన్ అప్‌డేట్ పేరుతో కార్మికులకు లేబర్ అధికారులు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ, నిజమైన కార్మికులు లబ్ధి పొందేలా లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అర్హత లేని వారందరూ లేబర్ కార్డులు తీసుకోవడంతో సంక్షేమ బోర్డు నిధులు దుర్వినియోగమవుతున్నాయని ఆరోపించారు. బోగస్ కార్డులపై సమగ్ర విచారణ జరిపించి, వాటిని తొలగించాలన్నారు. ఈనెల 21, 22న రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి, నాయకులు నూనె వెంకటేశ్వర్లు, కేఎస్.రెడ్డి, ధోటి వెంకన్న, గుండె రవి, రేవెల్లి యాదయ్య పాల్గొన్నారు.

నిరుపయోగంగా ఆలయ భూములు

●9లో..

ఆర్థికలావాదేవీనా? వివాహేతర సంబంధమా?

●8లో..

దివ్యాంగులకు అంత్యోదయ రేషన్‌కార్డులు ఇవ్వాలి


దివ్యాంగుల నుంచి వినతిపత్రాలు తీసుకుంటున్న గోలి ప్రభాకర్

కేతేపల్లి, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): అర్హులైన దివ్యాంగులందరికీ ప్రభుత్వం అంత్యోదయ రేషన్ కార్డులు ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోలి ప్రభాకర్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని కొప్పోలులో శనివారం ఉపాధి హామీ పని ప్రదేశంలో దివ్యాంగ కూలీలతో ఆయన సమావేశమయ్యారు.

కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల ముందు దివ్యాంగులకు ఇచ్చిన హామీ మేరకు అర్హులైన వారికి అంత్యోదయ కార్డులు, పింఛన్ రూ.6వేలకు పెంచాలని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రామచంద్రు, నాగరాజు, అమృతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డీ-అడిక్షన్ కేంద్రం ఏర్పాటెన్నడో?



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గంజాయి, డ్రగ్స్ విక్రయాలు విచ్చలవిడి గా లభ్యమవుతున్నాయి. దీంతో విద్యార్థు నుంచి మొదలు ప్రధానంగా యువత మత్తుకు బానిసలవుతున్నారు. ఈ క్రమంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేస్తూ గంజాయి, డ్రగ్స్ ఉమ్మడి జిల్లాలోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నా, ఏదో ఒక మార్గంలో రవాణా అవుతూనే ఉన్నా యి. సులువుగా మత్తు పదార్థాలు లభ్యమవుతుండటంతో బానిసవుతోం ది. ఈ క్రమంలో మత్తుకు బానిసలయిన వారిని మార్చేందుకు ఏర్పాటు చేయాలనుకున్న డీఅడిక్షన్ కేంద్రం ఏర్పాటు ఆలస్యమవుతోంది. మూడేళ్ల కిందటే ప్రతిపాదనలు పంపించినా కార్యరూపం దాల్చలేదు. కేంద్రం ద్వారా మత్తు వదిలించాలన్న ఉద్దేశ్యం ఆలస్యంతో నీరుగారిపోతోంది.

- వివరాలు 8లో

బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

చింతపల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని మదనాపురం లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆదివారం నుంచి 17వరకు నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లు వేసి విద్యుత్ లైట్లు ఏర్పాటు చేశారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ ఛైర్మన్ దేరంగుల మహేష్, సహాయ కమిషనర్ కె.భాస్కర్ కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

హాలియా, ఏప్రిల్12(ఆంధ్రజ్యోతి): నేడు ఉదయం 7.30 గంటల నుంచి 11.30 గంటల వరకు రామడుగు సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం కలుగుతుందని హాలియా విద్యుత్ ఏఈ ధన్‌రాజ్ శనివారం తెలిపారు. రామడుగు సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11 కేవీ తిమ్మాపురం అగ్రికల్చర్ ఫీడర్ లైన్‌కు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు.

శాంతిభద్రతల రక్షణే ధ్యేయం

గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు



ఇంటర్వ్యూ Interview

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయమని గుడిపల్లి ఎస్ఐ నర్సింహులు అన్నారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, తదితతర అంశాలపై 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి: మండలంలోని శాంతి భద్రతల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్ఐ: ఉమ్మడి పీఏపల్లి, గుడిపల్లి మండల పరిధిలోని శాంతి భద్రతల పరిరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా, వెంటనే అలెర్ట్ అవుతున్నాం. మున్ముందు కూడా ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు.

ఆంధ్రజ్యోతి: రోడ్డు ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు ?

ఎస్ఐ: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీరోజు వాహనాలు తనిఖీ చేస్తున్నాం. ఎవరైనా సంబంధిత పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా, హెల్మెంట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటున్నాం. అలాగే కెపాసిటీకి మించి వాహనాల్లో ప్రయాణికులను తీసుకెళ్లడం, ద్విచక్రవాహనంపై ముగ్గురు, నలుగురు వెళ్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: యువత వ్యసనాలకు గురికాకుండా ఉండేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు ?

ఎస్ఐ: యువత వ్యసనాలకు గురికాకుండా ఉండేందుకు యువతకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. గంజాయి, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు, మద్యం వంటి వ్యసనాలు తీసుకోవడం వల్ల ఏర్పడే ఆరోగ్య సమస్యలు, ఇబ్బందులు, వారి కుటుంబ పరిస్థితుల గురించి వివరిస్తున్నాం. అంతేకాకుండా యువత చెడు వ్యసనాలకు దూరం ఉంటూ సన్మార్గంలో పయనించాలి.

అరకొరగా తాగునీటి సరఫరా

● రంగుండ్ల తండాలో సరిపడా అందని మిషన్ భగీరథ నీరు
● ఇబ్బందులు పడుతున్న స్థానికులు

మిషన్ భగీరథ నీళ్లు సరిగా రాకపోవడంతో తండాలు, గ్రామాల్లో తాగునీటికి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఆయా గ్రామాల్లో గత్యంతరం లేని పరిస్థితుల్లో గ్రామా ల్లో సరఫరా అవుతున్న బోరు నీటిని తాగేందుకు వినియోగిస్తున్నారు. కొందరు గత్యంతరం లేక ప్రైవేట్ ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ల ద్వారా తాగునీటిని కొనుగోలు చేసి దాహార్తిని తీర్చుకుంటున్నారు.
● (ఆంధ్రజ్యోతి-తిరుమలగిరి(సాగర్)



రంగుండ్ల తండాలో అరకొరగా అందుతున్న నీరు, నీరులేక బోసిపోయిన పైపులైన్, మిషన్ భగీరథ ట్యాంక్

మండలంలోని రంగుండ్ల గ్రామంలోని గడ్డమీది తండాలో మిషన్ భగీరథ పథకాన్ని ప్రారంభించినప్పుడు ఈ తండాలో పైపులైన్లు, నల్లాలు బిగించినప్పటికీ నేటికీ సుమారు 80 ఇళ్లకు భగీరథ నీరు సరఫరా అయిన పాపాన పోలేదని గిరిజనులు పేర్కొనడం క్షేత్రస్థాయిలో పథకం ఎలా అమలవుతుందో అర్థం చేసుకోవచ్చు. పథకం ప్రారంభించిన నాటి నుంచి తమ ఇళ్లకు భగీరథ నీరు సరఫరా కాకపోవడంతో తమ ఇళ్లలో నీటి కుళాయిలు బోసిపోతున్నాయని వారు పేర్కొంటున్నారు. సుమారు 150 ఇళ్లకు కూడా రోజుకు కేవలం రెండు, మూడు బిందె లు మాత్రమే నీరు సరఫరా అవుతుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గడ్డమీదితండాకు భగీరథ నీటిని సరఫరా చేయడానికి గ్రామంలోని సేవాసాధు ఆలయ ప్రాంగణంలో ట్యాంకును ఏర్పాటు చేశారు. ఈ ట్యాంక్ గరిష్ట నీటి నిల్వ సామర్థ్యం 50 వేల లీటర్లు, ఈ ట్యాంక్ పరిధిలో 400 ఇళ్లకు తాగునీటిని సరఫరా చేసేందుకు తండాల్లోని ఆయా వీధుల్లో పైపులైన్లు, ఇళ్లకు నీటి కుళా యిలు బిగించేందుకు కాంట్రాక్టర్ల ద్వారా పనులు నిర్వహించారు. అయితే నిబంధనల ప్రకారం ఒక్కో మనిషికి రోజుకు గరిష్ఠంగా వంద లీటర్ల సురక్షిత నీటిని అందించాలనేది ప్రభుత్వ లక్ష్యం కానీ ఒక్కో ఇంటికి కూడా కనీసం 30 నుంచి 40లీటర్ల నీరు కూడా అందని పరిస్థితి ఇక్కడ నెలకొని ఉంది.

బోరు నీరే ఆధారం...

రంగుండ్లతండాలో మిషన్ భగీరథ నీరు పలు చోట్ల సక్రమంగా సరఫరా కాకపోవడంతో బోర్ల ద్వారా వచ్చే నీటినే తాగడానికి స్థానిక ప్రజలు వినియోగిస్తున్నారు. కొందరైతే తాగడానికి తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేట్ వాటర్ ప్లాంట్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తున్నారు. రంగుండ్ల తండాలో ప్రధానంగా గడ్డమీదితండాలోని సుమారు 200 ఇళ్లు, హేమ్లానాయక్ బజార్‌లో సుమారు 70 నుంచి 80 ఇళ్లు, ధరావత్ బజార్‌లో సుమారు 70 ఇళ్లకు భగీరథ నీరు సరిగా రాని పరిస్థితి ఎంతో కాలంగా ఉందని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ నేటికీ ఆ సమస్యను సంబంధిత అధికారులు పరిష్కరించలేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

తాగడానికి నీరు కొనుక్కుంటున్నాం



మా గడ్డమీదితండాకు భగీరథ నీరు సరిగా రావట్లేదు. కనీసం రెండు బిందెలు కూడా రాని వస్తలేవు. తాగడానికి ఒక క్యాన్‌కు రూ.12 చొప్పున కొనుగోలు చేసి తాగుతున్నాం. అధికారులు పట్టించుకొని మా ఇళ్లకు సక్రమంగా భగీరథ నీరు అందేలా చేయాలి.

దేపావత్ హామిలి, రంగుండ్లతండా

పట్టించుకోవడం లేదు



మా వీధిలోని సుమారు 80 ఇళ్లకు మిషన్ భగీరథ నీరు సక్రమంగా రావడం లేదు. ఈ సమస్య గురించి భగీరథ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పరిష్కరించడం లేదు. జిల్లా అధికారులు స్పందించి మా సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలి.

అంగోతు పాండు, రంగుండ్లతండా

త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం

రంగుండ్లతండాలో మిషన్ భగీరథ నీళ్ల ఇంటింటికి సప్లయ్ విషయంలో తలెత్తిన సమస్యను పరిష్కరిస్తాం. నీళ్ల సరఫరా సరిగా రావడం లేదని ఇటీవల కొందరు గ్రామస్థుల ఫిర్యాదు మేరకు తండాకు వెళ్లి పరిశీలించాం.

మధు,డీఈఈ, మిషన్‌భగీరథ

బీఆర్ఎస్ సభను జయప్రదం చేయాలి

మిర్యాలగూడ, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): వరంగల్‌లో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. స్థానిక రెడ్డికాలనీలోని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి రజతోత్సవ సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 25వ వసంతంలోకి అడుగిడుతున్న సందర్భంగా సభను విజయవంతం చేయాలన్నారు. పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యడవెల్లి శ్రీనివాసరెడ్డి, అన్న భీమోజు నాగార్జునాచారి, ఎండీ ముక్దుమ్, పాషా, ఇలియాస్ ఖాన్, అయిల వెంకన్న, శ్రీధర్‌రెడ్డి, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, రమావత్ భీమ్లానాయక్, యర్రమళ్ల దినేష్, పందిరి వేణు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌కు ఘన స్వాగతం



శంకర్‌నాయక్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

దామరచర్ల, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్‌కు కేతావత్‌తండావాసులు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా శనివారం మండలంలోని కేతావత్‌తండాకు రాగా తండావాసులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ తండాలోని ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఉన్నారు.

బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీగా చందంపేట వాసి

దేవరకొండ, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ లైబ్రరీ సెక్రటరీగా చందంపేట మండలం ముడుదండ్ల గ్రామానికి చెందిన జక్కుల వెంకటయ్య యాదవ్ ఎన్నికయ్యారు. శనివారం జరిగిన ఎన్నికల్లో వెంకటయ్య ఎన్నిక పట్ల దేవరకొండ, చందంపేటలోని వెంకటయ్య స్నేహితులు, గురువులు రజనీకాంత్, శ్రీపతిరావు, రాజు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

యూనియన్ బలోపేతానికి కృషి

చింతపల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): కాంక్రీట్, మిల్లర్స్, ఓనర్స్ లేబర్ యూనియన్ బలోపేతానికి తన వంతు కృషిచేస్తానని యూనియన్ మండల అధ్యక్షుడు విరమళ్ల శ్రీనివాస్ తెలిపారు. శనివారం చింతపల్లి, మర్రిగూడ, యాచారం, నాంపల్లి, గట్టుప్పల్, మల్లేపల్లి మాడ్గుల, అమన్‌గల్ మంచాల మండలాలకు చెందిన యూనియన్ సభ్యులతో వెంకటేశ్వరనగర్(మాల్)లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏడేళ్లుగా పెరిగిన ధరలకనుగుణంగా మిల్లర్, వైబ్రేటర్స్ కిరాయి పెంచేందుకు నిర్ణయించామన్నారు. యూనియన్ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే రూ.20,000 జరిమాన విధిస్తాన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లగ్గోని జంగయ్య, ఎం.రాజు, జంగయ్య, యాదయ్య పాల్గొన్నారు.

రేడియం స్టిక్కర్లు ఉపయోగించాలి

హాలియా, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): రాత్రివేళల్లో వెళ్లే వాహనాలను ప్రయాణికులు గుర్తించే విధంగా అన్ని వాహనాలకు వెనుక, ముందు రేడియం స్టిక్కర్లు అతికించాలని హాలియా ఎస్ఐ సతీష్‌రెడ్డి అన్నారు. శనివారం వజ్రతేజ రైస్‌మిల్లు వద్ద ట్రాక్టర్లు నడుపుతున్న డ్రైవర్లకు రేడియం స్టిక్కర్ల ఉపయోగాన్ని తెలియజేశారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

పాఠశాలలకు వంటసామగ్రి పంపిణీ



వంట సామగ్రి పంపిణీ చేస్తున్న ఎంఈవోలు

పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): పీఏపల్లి, గుడిపల్లి మండలాల్లోని 24 ప్రభుత్వ పాఠశాలలకు శనివారం వంట సామగ్రిని ఎంఈవోలు వెంకటయ్య, సముద్రాల శ్రీనయ్య ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఏళ్ల క్రితం వంట పాత్రల స్థానంలో నాణ్యతతో కూడిన కొత్త పాత్రలు, ఇతర సామగ్రి అందజేశారు. వంటపాత్రలు పాతబడిపోవడంతో వండిన అన్నం, పప్పు, కూరలు అడుగంటి రుచిగా ఉండడంలేదు. కొన్ని పాఠశాలల్లో అరకొర వంటపాత్రలతోనే వంట చేస్తుండడంతో వాటి స్థానంలో కొత్త వంటపాత్రలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌సీ సిబ్బంది వెంకట్, లచ్చిరాం, ఆయా మండలాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ



చిరుమర్తిలో లబ్దిదారుడి ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మాడ్గులపల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పేదల కడుపు నింపేందుకే ప్రభుత్వం రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చిరుమర్తి గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడి ఇంట్లో ఆయన భోజనంచేసి మాట్లాడారు. ధనవంతులతో సమానంగా పేదవారు కూడా సన్నబియ్యంతో భోజనం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పుల్లెంల సైదులు, పురుషోత్తంరెడ్డి, నరసింహ, ప్రసాద్, ఉపయ్య, కట్టా సిద్దార్థరెడ్డి, మునుగోటి యాదయ్య, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగాధర్ సేవలు మరువలేనివి

మిర్యాలగూడ: కాంగ్రెస్‌కు తిరునగరు గంగాధర్ చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ అన్నారు. గంగాధర్ జయంతి సందర్భంగా శనివారం పట్టణంలోని రాజీవ్‌చౌక్‌లోని గంగాధర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాపాడేవారన్నారు. పార్టీ సీనియర్ నేతలతో ఆయనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గంగాధర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చిలుకూరి బాలు, మునిసిపల్ మాజీ చైర్మన్లు తిరునగరు భార్గవ్, తిరునగరు నాగలక్ష్మి, సలీం, రామలింగం యాదవ్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, రాయపూడి భవాని, ఉమాశేఖర్ పాల్గొన్నారు.

రామయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

● డాక్టర్ ముఖ్వారామారావు

మిర్యాలగూడ, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): వనజీవి రామయ్య జీవితాన్ని ప్రతీఒక్కరు ఆదర్శంగా తీసుకొని పర్యావరణాన్ని పరిరక్షించాలని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ ముఖ్వా రామారావు అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వనజీవి రామయ్య మృతి పర్యావరణ ప్రేమికులకు తీరని లోటని, పర్యావరణాన్ని పరిరక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందనే విషయాన్ని ఈ సమాజానికి నేర్పించిన గొప్ప పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య అని కొనియాడారు. జేవీవీ ఆయన భావజాలాన్ని తప్పకుండా నెరవేరుస్తుందని, రామయ్య మృతి పట్ల వారి కుటుంబసభ్యులకు సానుభూతిని తెలిపారు. ఆయన వెంట జేవీవీ రాష్ట్ర నాయకులు కొండల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ తదితరులు ఉన్నారు.

దేవరకొండ: పర్యావరణ పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు వనజీవి రామయ్య అని, ఆయన మృతి తీరనిలోటని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం దేవరకొండలో రామయ్య మృతికి సంతాపం తెలిపి మాట్లాడారు. పొలాల మధ్య తిరుగుతూ లక్షలాది మొక్కలు నాటిన వ్యక్తి రామయ్య అని గుర్తు చేశారు. వన సంరక్షణ కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు.

దరఖాస్తుల పరిశీలన

చింతపల్లి, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్ యువశక్తి పథకం కింద నమోదు చేస్తున్న దరఖాస్తులను శనివారం తహసీల్దార్ రమాకాంత్‌శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా అభ్యర్థులందరూ ఈ నెల 14 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

గడువు పొడిగించాలి

మిర్యాలగూడ: రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు ఎప్రిల్ చివరి వరకు పొడిగించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ సీఎం రేవంత్‌రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. శనివారం ఈ మేరకు సీఎంకు లేఖరాసినట్లు తెలిపారు.

చెన్నకేశవస్వామి ఆలయంలో ఎమ్మెల్సీ పూజలు



ఆలయంలో ఎమ్మెల్సీని సన్మానిస్తున్న నిర్వాహకులు

తిరుమలగిరి(సాగర్), ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొంపెల్లి గ్రామంలో చెన్నకేశవస్వామి కల్యాణ మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మీసాల వెంకటేశ్వర్లు, జంగాల చెన్నయ్య, నాగార్జున, వెంకటయ్య, శ్రీను, అంజయ్య, లింగయ్య, కొండలు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పలువురికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు వంగూర శ్రీనివాస్ సంతాప సభలో ఎమ్మెల్సీ కోటిరెడ్డి పాల్గొని నివాళి అర్పించారు. అదే విధంగా మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతిచెందిన నాయకుడు బత్తుల సత్యనారాయణ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రహదారి మరమ్మతులు పూర్తి

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



పూర్తయిన రహదారి నిర్మాణం



గుర్రంపోడు, ఏప్రిల్ 12 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ-దేవరకొండ ప్రధాన రహదారికి మరమ్మతులు చేస్తున్నారు. గుర్రంపోడు మండలంలోని కొప్పోలు, గుర్రంపోడు వద్ద కిలోమీటర్ల మేర రోడ్డును తవ్వి కంకర, మట్టివేసి మూడు నెలలుగా వదిలేశారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి' దినపత్రికలో 'దుమ్ములేస్తోంది' అనే శీర్షికన గత నెల 27న కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు నాలుగు రోజులనుంచి రోడ్డు పనులను తారువేసి పూర్తి చేయించారు. దీంతో వాహనదారులకు ప్రయాణం సులభతరంగా మారింది. గత మూడు నెలలనుంచి ఇబ్బందులు పడ్డామని, రోడ్డు నిర్మాణం పూర్తికావడంతో ఆనందంగా ఉందని వాహనదారులు తెలిపారు.

దైవచింతనతోనే అద్భుతమైన శక్తి

● మెదక్ వ్యాసపీఠ స్వామీజీ శాంతానంద గిరి మహరాజ్ ● వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు ● ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు



మిర్యాలగూడలో మాట్లాడుతున్న శాంతానంద గిరి మహరాజ్ స్వామీజీ, దేవరకొండలో హనుమాన్ జయంతి ర్యాలీ

మిర్యాలగూడ టౌన్, ఏప్రిల్ 12(ఆంధ్రజ్యోతి): దైవచింతన, ఆధ్యాత్మిక భావాలతో అద్భుతమైన శక్తి లభిస్తుందని మెదక్ వ్యాసపీఠ స్వామీజీ శాంతానంద గిరి మహరాజ్ అన్నారు. పట్టణంలో శనివారం నిర్వహించిన హనుమజ్జయంతి కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అభయాన్నిచ్చే ఆంజనేయస్వామిని ఆరాధిస్తే ఆత్మస్థైర్యం పెరుగుతుందని, శక్తివంతులుగా మారుతారన్నారు. కాగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమజ్జయంతి, శోభాయాత్రకు పట్టణ, పరిసర ప్రాంత భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో గంజి సుధాకర్, బంటు సైదులు, గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, ఉప్పల శ్రీనివాస్, నీలిమారెడ్డి, నాంపల్లి రాంకుమార్, బొలిశెట్టి నాగయ్య, తల్లం వెంకన్న, గౌరు ప్రవీణ్, ఆవుల నరి, కనపర్తి రాంప్రసాద్, ఎడ్ల రమేష్, గిరి, మురళి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

దేవరకొండ: దేవరకొండ పట్టణంలో హనుమాన్ జయంతి వేడుకలను శనివారం ఆనందోత్సవాలు, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హనుమాన్ ఉత్సవ కమిటీ, బీజేపీ, హిందూ సంఘాల ఆధ్వర్యంలో దేవరకొండ పట్టణంలోని శివాలయం నుంచి హనుమంతుని విగ్రహంతో భారీ ర్యాలీ నిర్వహించారు. శివాలయంనుంచి బస్టాండ్ మీదుగా రామాలయం వరకు ర్యాలీ కొనసాగింది. దేవరకొండ ఇన్‌చార్జి డీఎస్పీ విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఐ నర్సింహులు దేవరకొండ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. హనుమాన్ ఉత్సవకమిటీ, బీజేపీ, హిందూ సంఘాల నేతలు కేతావత్ లాలునాయక్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బిల్యానాయక్, నక్క వెంకటేష్‌యాదవ్, నేతాళ్ల వెంకటేష్, నీల రవికుమార్, వస్కుల సుధాకర్, గుండాల అంజయ్య యాదవ్, సుదర్శన్ పాల్గొన్నారు.

రామాలయంలో పూజలు

దేవరకొండ కోదండ రామాలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతిహోమం పూజ, హనుమాన్ పూజలు, భగవద్గీత పారాయణం, విష్ణు సహస్ర నామయజ్ఞం నిర్వహించినట్లు ఆలయకమిటీ అధ్యక్షుడు గాజుల ఆంజనేయులు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. కార్యక్రమంలో వనం సుజాత, జగదీశ్వర్, గట్టు మోహన్, సముద్రాల చంద్రకళ, కోటయ్య, జ్యోతి, గీత, భాగ్యమ్మ, నాగలక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

చింతపల్లి: హన్‌మాన్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో భక్తులు అత్యంత వైభవంగా పూజలు చేశారు. ప్రధానంగా గొడుకొండ్ల, వీటీ నగర్, చింతపల్లి, కుర్మపల్లి, పోలేపల్లిరాంనగర్, వింజమూర్, వెంకటంపేట(తీదేడు) తదితర గ్రామాల్లో భక్తులు ఆలయంలో స్వామి వారికి సింధురాభిషేకం చేశారు. సాయంత్రం శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ అంగిరేకుల గోపాల్, ధర్మకర్తలు ఇడుకుళ్ల రాంమోహన్ సుచిత్ర, భారత్, యువసేన యూత్ అధ్యక్షుడు మల్లోజు జగన్‌చారి, డాక్టర్ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.